మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :119 | శనివారం 29 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

# కేసీఆర్ పాలనలో సౌ'భాగ్యనగరం..
# అసమర్థ కాంగ్రెస్ పాలనలో అ'భాగ్యనగరం..


2 లో

## కేటీఆర్

పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనంగరంగా ఉన్న హైదరాబాద్ 15 నెలల అసమర్థ కాంగ్రెస్ ఏలుబడిలో అభాగ్యనగరంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళ్లు తగ్గాయని విమర్శించారు. అమ్మకాలు జరగకపోవడంతో రియల్టర్లు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోవాలని, అబద్ధాలు చెప్పడం కాదు అభివృద్ధి చేయడం నేర్చుకోవాలని కాంగ్రెస్ పాలకులకు చురకలంటించారు.

# 6వేల మందిపై వేటు..
# రేవంత్ సర్కార్ సంచలనం


2 లో

ఒకరు ఇద్దరు కాదు. పదులు వందలు కూడా కాదు. వేలు.. ఏకంగా 6వేల 729 అధికారులపై తెలంగాణ సర్కారు వేటు వేసింది. ఈ లిస్ట్‌లో మెట్రో రైల్ ఎంపీ ఎన్‌వీఎస్ రెడ్డి, యాదగిరిగుట్ట ఆలయ వైస్ చైర్మన్ జి.కిషన్‌రావు, కన్సల్టెంట్ ఇంజినీరు బి ఎల్ ఎన్ రెడ్డి తదితర బడా ఆఫీసర్లు ఉన్నారు. వీరితో పాటు 10 మంది ట్రాన్స్‌కో, జెన్‌కో డైరెక్టర్లనూ తొలగించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి నెలాఖరుకల్లా అందరినీ తొలగించాలని ఆదేశించారు. అయితే.. వేటు పడిన వారంతా కాంట్రాక్ట్ ఉద్యోగులే కావడం ఆసక్తికరం.



# మోస్ట్ పవర్‌ఫుల్ ఇండియన్స్ లిస్ట్‌లో మోదీ టాప్..
# 28వ స్థానంలో సీఎం రేవంత్ రెడ్డి

- 2,3 వ స్థానాల్లో అమిత్ షా , జైశంకర్
- 9వ స్థానంలో రాహుల్ గాంధీ
- 28వ స్థానంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- ఏపీ సీఎం చంద్రబాబుకు 14వ స్థానం,73వ స్థానంలో పవన్ కల్యాణ్
- మాజీ సీఎంలు కేసీఆర్, జగన్‌కు జాబితాలో చోటు లేకపోవడం విశేషం
- రోహిత్ శర్మకు 48 , 92వ స్థానంలో అల్లు అర్జున్
- ఇండియన్ ఎక్స్ ప్రెస్ ఐఈ-100 జాబితా రిలీజ్

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మోస్ట్ పవర్‌ఫుల్ ఇండియన్స్ జాబితా రిలీజైంది. వరుసగా మరోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ టాప్ పొజిషన్‌లో నిలిచారు. జవహర్ లాల్ నెహ్రూ తర్వాత మూడో సారి కేంద్రంలో పగ్గాలు చేపట్టడం ఆయన పట్ల ప్రజాదరణ తగ్గకుండా చేసిందని నివేది తెలిపింది. రెండో స్థానంలో అమిత్ షా, మూడో స్థానంలో కేంద్రమంత్రి జైశంకర్, నాలుగో స్థానంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ నిలవగా లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 9వ స్థానంలో నిలిచారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎంఐఎం అధ్యక్షుడు అసద్దుదీన్ ఒవైసీ, ఐకానిక్ స్టార్ అల్లుఅర్జున్ కు జాబితాలో చోటు దక్కింది.

### 28వ స్థానంలో సీఎం రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐఈ 100 లో 28 వస్థానంలో నిలిచారు. గతంలో ఆయన స్థానం 38గా ఉండేది. పది ర్యాంకులు మెరుగు పడటం విశేషం. 2021లో టీపీసీసీ చీఫ్‌గా నియమితులైన తర్వాత పార్టీలో అసంతృప్తిని ఎదుర్కోవడంతోపాటు వర్గపోరుతో కూడిన కాంగ్రెస్ పార్టీని 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయంవైపు నడిపించారని ఈ నివేదిక పేర్కొన్నది.

2 లో

# కాంగ్రెస్ పార్టీ
## ఇకనైనా నిజాలు మాట్లాడాలి : ఎమ్మెల్సీ కవిత


2 లో

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఇకనైనా నిజాలు మాట్లాడాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. కాంగ్రెస్ తాము ఇన్నాళ్లు చెప్పినవి అబద్ధాలు అని ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని అన్నారు. శాసనమండలిలో ఇవాళ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు. అప్పులపై కాంగ్రెస్ నేతల తప్పులు బయటపడ్డాయని అన్నారు.


# పాలమూరు ఎత్తిపోతలకు
## జాతీయ హెూదా కుదరదు: కేంద్రం



పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా కల్పించాలంటూ తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. కృష్ణానదీ జలాలపై తెలంగాణ, ఏపీ మధ్య వివాదం కోర్టులో ఉన్న నేపథ్యంలో జాతీయ హెూదా సాధ్యం కాదని జల్‌శక్తి శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను తిరిగి పంపినట్లు లోక్‌సభకు కేంద్రం వెల్లడించింది. 2024 డిసెంబర్‌లోనే ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపింది. ఈ మేరకు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు జల్‌శక్తిశాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది.


# తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం మంచిదే..
## పవన్ కల్యాణ్ ప్రశంసలు

కోనోకార్పస్ చెట్ల నిషేధంపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ శుభపరిణామమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సభ్యులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఇవాళ(శుక్రవారం) పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు. మానవాళికి ముప్పు తెచ్చే కోనోకార్పస్ చెట్ల పెంపకం నిషేధం అవసరమని చెప్పారు. చాలాకాలం ప్రయత్నం తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ కోనో కార్పస్ చెట్టుకు సంబంధించి ముప్పును గమనించి అసెంబ్లీ హాల్లో చర్చించడం అభినందనీయమని పవన్ కల్యాణ్ కొనియాడారు.


2 లో

## నేటిమాట

"మన జీవితం ఒక దీపంలా ఉండాలి. మన చుట్టూ ఉండే చీకటిని దూరం చేయడానికి వెలుగునిచ్చే దీపం కావాలి."



రవీంద్రనాథ్ ఠాగూర్

# నిరుద్యోగులకు బిగ్ అలర్ట్..
## జాబ్ నోటిఫికేషన్లపై మంత్రి కీలక ప్రకటన


2 లో

దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ను.. ఆయన నివాసంలో కలిసి బుడగ జంగాల కుల సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వారందరికీ శుభాకాంక్షలు చెప్పారు. 'మొత్తం షెడ్యూల్డ్ కులాల్లో బుడగ జంగాల అక్షరాస్యత చాలా తక్కువగా ఉంది. ఆర్థికంగా, సామాజికంగా కూడా అత్యంత వెనకబడి ఉన్నారు. అందుకే మీ కులాన్ని అత్యంత వెనుకబడిన గ్రూప్ 1లో చేర్చడం జరిగింది. ఈ గ్రూపునకు జనాభాకు మించి రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. మీరంతా మీ పిల్లలను మంచిగా చదివించుకోవాలి. ఆత్మగౌరవంతో బతకాలి. ఎవరైనా ఏదైనా చెబితే, మంచి చెడు తర్కంగా ఆలోచన చేయాలి. ఒకరినొకరు తిట్టుకోవడం, కించపర్చుకునే విధానం మంచిది కాదు. ఆ పద్ధతి మార్చుకోవాలి' అని మంత్రి సూచించారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకంపై బిగ్ అప్‌డేట్..
## మొదటి విడత రూ.లక్ష వచ్చేసినట్లే.. !



2 లో

ఇందిరమ్మ ఇండ్ల ప్రాజెక్ట్‌లో ఉన్న పనుల వేగాన్ని పెంచడానికి.. ముఖ్యంగా బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే డబ్బు చెల్లింపులు జరపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. శుక్రవారం.. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో వరంగల్ జిల్లాకు సంబంధించిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి మరియు పలువురు ఇతర అధికారులు పాల్గొన్నారు.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



# మోస్ట్ పవర్‌ఫుల్ ఇండియన్స్ లిస్ట్‌లో మోదీ టాప్..28వ స్థానంలో సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్‌ను ఓడించి ఆ పార్టీకి షాకిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్‌రెడ్డి బయటివ్యక్తి అని కనిపించినప్పటికీ ఆ విమర్శలన్నింటినీ దాటుకుని పార్టీని విజయతీరంవైపు నడిపినట్లు ఈ రిపోర్టు తెలిపింది. ఆరు గ్యారెంటీల హామీ అమలు ఆయన ముందున్న ప్రధానమైన సవాలు అని పేర్కొంది ఐఈ-100 నివేదిక. యాక్టివ్ అవుతున్న బీజేపీని ఎదుర్కోవడం ఆయనకు సవాలు అని తెలిపింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన పార్టీని గెలిపించుకోవాల్సి ఉందని సూచించింది.

## 14వ ప్లేస్ చంద్రబాబు, పవన్ కు 73ర్యాంకు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు కు జాబితాలో 14వ స్థానం దక్కింది. వైసీపీని ఓడించేందుకు కూటమి అవసరమని గ్రహించిన చంద్రబాబు, 2024 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో పొత్తుపెట్టుకొని విజయం సాధించారని తెలిపింది. గత ఏడాది జాబితాలో కనిపించని చంద్రబాబు ఈ సారి ఏకంగా 14వ ప్లేస్‌లో నిలవడం విశేషం. మళ్లీ జాతీయ రాజకీయాల్లో కీలక మిత్రపక్షంగా నిలిచారు. స్వర్ణాంధ్రఏ2047ను అమలు చేయడం, సూపర్ 6 హామీలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఈ నివేదిక పేర్కొన్నది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గతేడాది ఈ జాబితా చోటు లేకపోయినా ఈసారి 73వ స్థానంలో నిలిచారు.

## కేసీఆర్, జగన్‌కు దక్కని చోటు..

జాబితాలో తెలంగాణ, ఏపీ తాజా మాజీ సీఎంలు కేసీఆర్, జగన్‌కు చోటు దక్కలేదు. బీహార్‌లో అధికారంలో లేకపోయినా ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ 86, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్‌కు 87వ స్థానాలు దక్కాయి. ఇటీవల ఢిల్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేఖా గుప్తా ఈ జాబితాలో 65వ స్థానం సాధించడం విశేసం

## బన్నీకి 92, రోహిత్ శర్మకు 48

పుష్ప-2 సినిమాతో ప్రపంచ స్థాయిలో సత్తా చాటిన అల్లు అర్జున్ కు ఈ జాబితాలో 92వ స్థానం దక్కడం విశేషం. బన్నీ మినహా మిగతా టాలీవుడ్ నటులెవరికీ స్థానం దక్కలేదు. క్రికెటర్లలో రోహిత్ శర్మ 48, విరాట్ కోహ్లీకి 72, బుమ్రా 83 స్థానం దక్కించుకున్నారు. అలియా బట్ 100 ర్యాంక్‌లో ఈ జాబితాలో ఆఖరిలో నిలిచారు. వీరితోపాటు 10, 11వ స్థానాల్లో ముకేశ్ అంబానీ, గౌతం అదానీలు నిలిచారు. చెస్ విశ్వనాథ్, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాతో పాటు తదితరులు జాబితాలో చోటు దక్కించుకున్నారు.

# కేసీఆర్ పాలనలో సౌ‘భాగ్యనగరం’.. అసమర్థ కాంగ్రెస్ పాలనలో అ‘భాగ్యనగరం’: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

‘పదేళ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనగరం.. 15 నెలల అసమర్థ కాంగ్రెస్ పాలనలో అభాగ్యనగరం. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో తగ్గిన ఇండ్ల కొనుగోళ్లు. పేదల ఇండ్ల పైకి బుల్డోజర్లు, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు. రియల్ ధమాల్.. ఇన్ఫ్రా సజీవ సమాధి. మూసీ, హైడ్రా పేరుతో మూటలు కడుతున్న కాంగ్రెస్ గద్దలు. అమ్మకాలు జరగక ఆందోళనలో రియల్టర్లు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి.

హైదరాబాద్‌లో గత త్రైమాసికంలో 49 శాతం తగ్గిన ఇళ్ల విక్రయాలు. ఆఫీస్ లీజింగ్ కూడా అధఃపాతాళానికి. 2025 జనవరి-మార్చి మధ్య 41 శాతం తగ్గుదల. కాంగ్రెస్ సర్కార్ దూరదృష్టి లేని, అసమర్థ విధానాలే ఈ పతనానికి కారణం. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోండి. అబద్ధాలు చెప్పడం కాదు.. అభివృద్ధి చేయడం నేర్చుకోండి.’ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకంపై బిగ్ అప్‌డేట్.. మొదటి విడత రూ.లక్ష వచ్చేసినట్లే.. !

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్ట్. దీనిని విజయవంతంగా పూర్తి చేయడం చాలా ముఖ్యం. కాబట్టి కలెక్టర్లు పనులు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు . ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి డబ్బులను నాలుగు విడతల్లో మంజూరు చేస్తారు. మొదటి విడత చెల్లింపులు.. బేస్‌మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు రూ. 1 లక్ష అందించాల్సి ఉంది. అలాగే.. ఈ ఇండ్ల వివరాలు హౌసింగ్ విభాగానికి పంపితే.. వెంటనే ఆ చెల్లింపులు జరుగుతాయని చెప్పారు. ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశించారు.

ఇందిరమ్మ ఇండ్లలో కొన్ని సమస్యలు ఇంకా ఉన్నాయన్నారు. ఉదాహరణకు.. ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటివరకు 2BHK ఇండ్లు కేటాయించకపోవడం.. మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం వంటి సమస్యలను మంత్రి చర్చించారు. అయితే అసంపూర్తిగా ఉన్న ఇండ్లను లబ్ధిదారులే పూర్తి చేయడానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించబడుతుందని ఆయన తెలిపారు.

ఎప్పుడూ లేని విధంగా మార్చి నెలలోనే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఈ పరిస్థితుల్లో ఏ గ్రామం లేదా పట్టణంలోనూ తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. వర్షాకాలం మొదలయ్యే ముందు ప్రతి గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలి. ఇది ముఖ్యంగా జిల్లా కలెక్టర్ల బాధ్యత అని అన్నారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని.. అలాగే పాడైపోయిన బోర్లు, హ్యాండ్ పంప్స్‌ను త్వరగా మరమ్మత్తు చేయించాలని ఆయన సూచించారు.

వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం కూడా ప్రాధాన్యమైన అంశం. ఈ ఆసుపత్రి రెండు నెలల్లో నిర్మాణాన్ని పూర్తి చేసి.. ఆ తరువాత మరో నెల రోజుల్లో వైద్య సేవల కోసం అవసరమైన పరికరాలు అమర్చాలి. జూన్ నెలాఖరున దీనిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా చూడాలని మంత్రి చెప్పారు. ఈ ఆసుపత్రి ప్రారంభం అయ్యే ప్రక్రియలో.. ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## తెలంగాణకు బీవైడీ.. బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఫలితమే: కేటీఆర్

రాష్ట్రానికి బీవైడీ కార్ల సంస్థ పెట్టుబడి రావడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతోషం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాల వల్లే రాష్ట్రానికి బీవైడీ సంస్థ వచ్చిందన్నారు. 2023లోనే 10 బిలియన్ డాలర్ల పెట్టుబడికి బీవైడీ, ఒలెక్ట్రా అంగీకారం కుదుర్చుకున్నాయని చెప్పారు. బీవైడీ కంపెనీ రాష్ట్రానికి రావడం ఫార్ములా-ఈ రేసు ప్రత్యక్షఫలితమని వెల్లడించారు. బీవైడీ రాకకు ఏండ్ల తరబడి కష్టపడిన అందరికి ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు.‘బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితోనే తెలంగాణకు బీవైడీ సంస్థ వచ్చింది. నాడు బీఆర్ఎస్ చేసిన కృషి.. నేడు ఫలితించింది. దిగ్గజ కంపెనీ భారీ పెట్టుబడితో యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయి. ఫార్ములా-ఈ రేసు నిర్వహణతో ప్రపంచం దృష్టిని తెలంగాణ ఆకర్షించింది. ప్రభుత్వాలు మంచి విధానాలు ప్రవేశపెడితే నీచమైన రాజకీయాలను అధిగమించి మంచి ఫలితాలు వస్తాయి. తాము ప్రవేశపెట్టిన తెలంగాణ మొబిలిటీ వ్యాలీ, ఈవీ విధానం వల్లే ఈ రోజు బీవైడీ తెలంగాణకు వచ్చింది. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ, ఈవీ పాలసీ భాగంగానే ఫార్ములా-ఈ రేస్‌ను నిర్వహించాం. తమ విధానాల వల్లే తెలంగాణకు ఇంత భారీ పెట్టుబడి వచ్చింది. ఈ పెట్టుబడి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు.’ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# 6వేల మందిపై వేటు.. రేవంత్ సర్కార్ సంచలనం

మొదటి పేజీ తరువాయి

**ఎందుకు వేటు వేశారంటే..**

రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక ప్రభుత్వం పాలనా పరంగా తీసుకున్న అతిపెద్ద సంచలన నిర్ణయం ఇదేనని చెప్పాలి. రిటైర్మెంట్ అయ్యాక కూడా కాంట్రాక్టు పద్ధతిలో కొనసాగుతున్న వారందరికీ చెక్ పెట్టాలని సర్కారు నిర్ణయించింది. అలా పదవీ విరమణ తర్వాత కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగం చేస్తున్న 6,729 మందిని గుర్తించింది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఒక్కసారిగా ఆ వేలాది మంది కాంట్రాక్ట్ ఉద్యోగులపై వేటు వేసింది ప్రభుత్వం. ఖాళీ అయిన ఆ స్థానాల్లో వెంటనే సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులను నియమించాలని ఆదేశించింది రేవంత్ సర్కార్.

## కీలక విభాగాల్లో.. కీలక పదవుల్లో..

మునిసిపల్ శాఖలో 177 మంది అధికారులు కాంట్రాక్ట్ పద్ధతిలో కొనసాగుతున్నారు. వీరంతా ఇక ఇంటికే. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, హైదరాబాద్ వాటర్‌వర్క్స్, మెట్రోరైల్, రెరా, మెప్మా, క్యూడీఏ, వైటిడీఏ.. ఇలా పలు శాఖల్లో పనిచేస్తున్న రిటైర్డ్ ఐఏఎస్‌లు, ఆర్డీఓలు, డీఎఫ్‌వోలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు ఉన్నారు. ఆ లెక్క 6వేల 729గా తేలింది. సర్వీస్‌లో ఉన్నవారిని తీసుకోకుండా.. ఇలా రిటైర్ అయిన వారిని భారీ వేతనాలు చెల్లించి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా నియమించడం ఏంటని సీఎం రేవంత్ రెడ్డి మొదటినుంచీ తప్పుపడుతూనే ఉన్నారు. ఇన్నాళ్లకు ఆయా ఆఫీసర్లపై వేటు పడింది.

## 15 ఏళ్లు పదవిలో.. మెట్రో ఎండీ తొలగింపు..

మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డిని తొలగించడం మొత్తం జాబితాలోకే సంచలన నిర్ణయం. మెట్రో ప్రాజెక్టు మొదలైనప్పటి నుంచీ.. 2007 నుంచీ ఆయన ఎండీగా కొనసాగుతున్నారు. వైఎస్ఆర్ హయాంలోనే నియమితులయ్యారు. ప్రభుత్వాలు మారినా.. దాదాపు 18 ఏళ్లుగా మెట్రో బాస్‌గా చెలామణి అయ్యారు. ఏ అధికారి కూడా ఇంత సుదీర్ఘ కాలం ఎండీగా ఉండటం సమంజసం కాదని.. అందులోనూ కాంట్రాక్ట్ విధానంలో పని చేయడం మంచిది కాదని.. ప్రభుత్వం భావించినట్టుంది. ప్రస్తుతం మెట్రోను హైదరాబాద్ నలువైపులా విస్తరించే ప్రాజెక్ట్ చేపట్టింది సర్కారు. అందుకే, సర్వీస్‌లో ఉన్న అధికారినే మెట్రో ఎండీగా నియమించబోతోంది. ఇక ఎన్‌వీఎస్ రెడ్డికి మెట్రోతో ఉన్న అనుబంధం ముగిసిపోయినట్టే.

## లక్షల్లో వేతనాలు.. ఖజానాకు తూట్లు?

అటు, యాదగిరిగుట్ట ఆలయ వైస్ ఛైర్మన్ జి.కిషన్‌రావును సైతం తొలగించారు. కేసీఆర్‌కు కిషన్‌రావు అత్యంత సన్నిహితుడనే పేరుంది. యాదగిరిగుట్ట పునర్నిర్మాణం ఆయన ఆధ్వర్యంలోనే జరిగింది. ప్రభుత్వం మారాక కూడా ఏడాదికి పైగా కిషన్‌రావును కొనసాగించారు. కాంట్రాక్ట్ అధికారులు వద్దు అనే పాలసీలో భాగంగా ఆయనపైనా వేటు పడింది. ఇలా.. అనేక కీలక విభాగాల్లో.. లక్షల వేతనాలతో కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు జరపడం ఖజానాకు పెను భారంగా మారింది. రెగ్యులర్ ఉద్యోగులు ఉండగా.. ఈ అదనపు ఆఫీసర్లు ఎందుకంటూ పాలనలో ప్రక్షాళన మొదలుపెట్టారు సీఎం రేవంత్‌రెడ్డి. మొదటి వేటులోనే ఏకంగా 6,729 మందిని తీసేయడం మాత్రం బిగ్ బ్రేకింగే అని చెప్పాలి .

# తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం మంచిదే.. పవన్ కల్యాణ్ ప్రశంసలు

కోనోకార్పస్ చెట్ల నిషేధంపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ శుభపరిణామమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సభ్యులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఇవాళ(శుక్రవారం) పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు. మానవాళికి ముప్పు తెచ్చే కోనోకార్పస్ చెట్ల పెంపకం నిషేధం అవసరమని చెప్పారు. చాలాకాలం ప్రయత్నం తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ కోనో కార్పస్ చెట్టుకు సంబంధించి ముప్పును గమనించి అసెంబ్లీ హాల్లో చర్చించడం అభినందనీయమని పవన్ కల్యాణ్ కొనియాడారు.

తెలంగాణ స్పీకర్ వెంటనే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కోనోకార్పస్ చెట్లను త్వరితగతిన నిర్మూలించే విధంగా చర్యలకు ఆదేశించడం అభినందనీయని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తెలంగాణ శాసన వ్యవస్థ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణ వ్యవస్థకు ఈ మొక్కలు అనుగుణంగా లేనందున, స్వదేశీ చెట్లకు బదులుగా వీటిని నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని పవన్ కల్యాణ్ తెలిపారు.

కోనోకార్పస్ చెట్లు మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారని పవన్ కల్యాణ్ అన్నారు. ఇవి శ్వాసకోశ సమస్యలు, అలర్జీలకు కారణమవుతాయన్నారు. పాకిస్తాన్‌లోని కరాచీలో ఈ చెట్ల వల్ల ఆస్థమా రోగుల సంఖ్య పెరిగినట్లు పరిశోధనలు వెల్లడించాయని చెప్పారు. కరాచీ యూనివర్సిటీ అధ్యయనాల ప్రకారం ఈ చెట్ల వల్ల గాలి నాణ్యత దెబ్బతిని, ఆస్థమా కేసులు పెరిగాయని నిర్ధారించారు. ఈ అనుభవాల ఆధారంగా కొన్ని దేశాలు వీటి పెంపకాన్ని నిషేధించాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# హైకోర్టులో విష్ణు ప్రియకు బిగ్ షాక్

తెలుగు రాష్ట్రాల్ని కుదిపేస్తున్నే బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో నటి విష్ణు ప్రియాకు భారీ షాక్ తగిలింది. బెట్టింగ్ యాప్స్ కేసులో ఆమెకు ముందస్తు బెయిల్ ఇవ్వడం కుదరదని తెలంగాణ హైకోర్టు తేల్చి చెప్పింది.

బెట్టింగ్ యాప్స్ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ విష్ణు ప్రియ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టు విచారణ చేపట్టింది. విచారణ సమయంలో ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు విష్ణు ప్రియకు ముందుస్తు బెయిల్ ఇవ్వలేమని తేల్చి చెప్పింది. విచారణ అధికారి ఎదుట హాజరు కావాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది.

ప్రముఖులపై కేసులు

బెట్టింగ్ యాప్ వివాదంలో తెలంగాణ పోలీసులు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న ప్రముఖులపై కేసులు నమోదు చేశారు. విచారిస్తున్నారు. వారిలో విష్ణు ప్రియా సైతం ఉన్నారు. అయితే ఈ వివాదంలో నటి విష్ణుప్రియ మార్చి 20 పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు.

ఈ తరుణంలో విష్ణుప్రియ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ముందుస్తు బెయిల్ కావాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణ చేపట్టిన కోర్టు ఆమెకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు అంగీకరించలేదు. ఈ రోజు ఆమె పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయడానికి మరియు దర్యాప్తును నిలిపివేయడానికి హైకోర్టు తిరస్కరించింది. అదే సమయంలో ఈ కేసులో పోలీసులతో సహకరించాలని విష్ణుప్రియకు హైకోర్టు సూచించింది. చట్టబద్ధంగా దర్యాప్తు కొనసాగించాలని పోలీసులకు హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# కాంగ్రెస్ పార్టీ ఇకనైనా నిజాలు మాట్లాడాలి : ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రం అప్పులు మొత్తం రూ.4.42 లక్షలుగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ.8 లక్షల కోట్లు అప్పులున్నాయని దష్ప్రచారం చేస్తున్నారని కవిత విమర్శించారు. అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా నిజాలు చెప్పాలని అన్నారు. అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని సూచించారు. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని, స్వయంగా ఇరిగేషన్ మంత్రి మండలిలో ఈ విషయం చెప్పారని అన్నారు.

‘నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా..?’ అని కవిత ప్రశ్నించారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని చెప్పారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ జరుగుతుందని ఆమె తెలిపారు. మహాకుంభమేళా తరహాలో సభను నిర్వహిస్తామని అన్నారు. ఇరవై ఐదు వసంతాల బీఆర్ఎస్ పార్టీ ఉత్సవాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కవిత పిలుపునిచ్చారు. శాసనమండలిలో బీఆర్ఎస్ ప్రజల గొంతుకగా వ్యవహరించిందని అన్నారు.

సమన్వయంతో అన్ని అవకాశాలను వాడుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించామని, అన్ని చర్చల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టామని కవిత చెప్పారు. ప్రజలు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల సమస్యలపై గళమెత్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతి రోజూ వినూత్న రీతిలో నిరసనలు తెలిపామని గుర్తుచేశారు. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపామని అన్నారు.

ఫీజు రీయింబర్స్ మెంట్‌పై తాము చేసిన పోరాటానికి ప్రభుత్వం దిగొచ్చిందని, ఎప్పటికప్పుడు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారని చెప్పారు. ప్రకటించిన విధంగా సీఎం ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేసేవరకు తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కవిత అన్నారు. ఈ మండలి సమావేశాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయని, ఈ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయని తెలిపారు.

ఆ బిల్లుల ఆమోదానికి బీఆర్ఎస్ పార్టీ కృషి ఫలితం ఎంతో ఉందన్నారు. అసెంబ్లీ సాక్షిగా మహిళలను ఉద్దేశించి పరుష పదజాలంతో ముఖ్యమంత్రి అసభ్యంగా మాట్లాడారని, ఆ వ్యాఖ్యలు ఆయన చరిత్రలో మరకగా ఉండిపోతాయని అన్నారు.

# నిరుద్యోగులకు బిగ్ అలర్ట్.. జాబ్ నోటిఫికేషన్లపై మంత్రి కీలక ప్రకటన

మొదటి పేజీ తరువాయి

అంతేకాదు.. ‘ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుని ఉపాధి, ఉద్యోగావకాశాలు పొందాలి. త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల అవుతాయి. వర్గీకరణ ప్రకారం గ్రూపుల వారీగా ఉద్యోగాలు రిజర్వ్ చేయబడుతాయి. ఆ ఉద్యోగాలు పొందేలా మీ పిల్లలను సిద్ధం చేయండి. వారికి మంచి చదువు చెప్పించండి, కోచింగ్ ఇప్పించండి. మీకు అవసరమైన సహకారం అందించే బాధ్యత మాది, ప్రభుత్వానిది’ అని మంత్రి దామోదర రాజనర్సింహ కీలక సూచనలు చేశారు.

# ప్రతిభగల యువతే తెలంగాణకు అతి పెద్ద ఆస్తి: మంత్రి శ్రీధర్‌బాబు



తెలంగాణ భావితరాల అవసరాలకు అనుగుణంగా సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏఐ ఫ్యూచర్ సిటీని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఉగాది తర్వాత ‘ఏఐ ఫ్యూచర్ సిటీ’కి భూమి పూజ ఉంటుందన్నారు. 200 ఎకరాల విస్తీర్ణంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఏఐ సిటీని నిర్మించనున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టులో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే అనేక దిగ్గజ టెక్ సంస్థలు ఆసక్తి వ్యక్తం చేశాయన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా దేశంలోని ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ రంగంలో తెలంగాణ హబ్‌గా మారుతుందన్నారు.

“డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో ఇప్పటికే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలను ప్రారంభించాం. త్వరలోనే క్వాంటం కంప్యూటింగ్‌లోనూ కేంద్రం ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. టెక్నాలజీ అంటేనే ప్రపంచం హైదరాబాద్ వైపు చూడాలి. అలా చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక మంది పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. వారికి ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటాం. పారిశ్రామికవేత్తలు ఎదిగితే... రాష్ట్రం కూడా వృద్ధి చెందుతుంది. ప్రతిభగల యువతే తెలంగాణకు ఉన్న అతి పెద్ద ఆస్తి” అని అన్నారు.

# రజతోత్సవ సభ.. కొత్త తరానికి కొత్త ఆలోచనలు..!



హనుమకొండలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ గురించి బీఆర్ఎస్ నేతలు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎల్కతుర్తిలో జరగబోయే రజతోత్సవ సభ కొత్త తరానికి కొత్త ఆలోచనలు కలిగించే వేదికగా మారుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపిన ఘనత బీఆర్ఎస్‌దే అని పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్‌పై విమర్శలు చేశాయని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటికన్నా ప్రత్యేకమని అన్నారు.

మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, 25 వసంతాల పండుగకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని, ఈ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపుగా మారనుందని చెప్పారు. కేసీఆర్ స్పెషల్ ఆదేశాల మేరకు సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ 25 వసంతాల పండుగను వరంగల్‌లో జరపడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల వసతులు అందించాలని కేసీఆర్ ఆదేశించారని తెలిపారు.

ఈ సభ కోసం విశాల స్థలాన్ని కేటాయించామని, సభ నిర్వహణ కోసం రైతులు NOC ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సభతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకుంటాయని నేతలు అభిప్రాయపడ్డారు.

# నరసింహులపేట మండల కేంద్రంలో

## పిఆర్టియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

- పదవి విరమణ వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ
- ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి
- ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి




నరసింహులపేట, 28 మార్చి (క్రాంతిన్యూస్): ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్యారంగ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని ఖమ్మం–నల్లగొండ–వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ లో పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు ఎర్ర పూర్ణచందర్. ఆధ్వర్యంలో ఎమ్మెల్సీని శాలువాలు పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తన గెలుపు ఉపాధ్యాయ ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. ఈ ఎన్నికలో రాజకీయ, కార్పొరేట్ శక్తులను పక్కనపెట్టి ఉపాధ్యాయుడిగా ఉన్న తనని మండలికి పంపిచ్చారన్నారు. ఏ నమ్మకంతో అయితే తనను గెలిపించారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు

త్వరలోనే సీపీఎస్ రద్దు, ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు, పెండింగ్ డీఏలు, పీఆర్సీ, గురుకుల ఉపాధ్యాయ సమస్యలు, కేజీబీవీ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తన గెలుపునకు కృషి చేసిన ప్రతి పీఆర్టీయూ కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీపాల్ రెడ్డిని శాలువా, పూలమలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మొదటిసారి రావడంతో ఆయనకు మెయిన్ సెంటర్ నుండి గుడి వరకు బైక్ ర్యాలీ తీసి బానసంచారాలతో కాల్చి ఘనంగా ఆహ్వానించారు అనంతరం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు మండల కేంద్రంలో మండల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాస స్వామి అనురాధ పదవి విరమణ వేడుకలకు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి హాజరై వారిని సాల్వతోసన్మానించారు ఈ కార్యక్రమంలో

రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సంజీవ. ఎంఈఓరామ్మోహన్ రావు. జానకి సుమన. విష్ణువర్ధన్ రెడ్డి. హనుమాన్ వెంకట్ రెడ్డి. ఎల్లారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి చంద్రమౌళి నిరంజన్ రెడ్డి మోహన్ రెడ్డి వీరేందర్ నగేష్ కర్ణాకర్ రెడ్డి రాజు జగన్ మరియు ప్రాథమిక సభ్యులు తోపాటు తదితరులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు తోపాటు తదితరులు పాల్గొన్నారు






# నరసింహ యాదవ్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి భారీగా తరలిరండి శంకర్ యాదవ్.

తిరుపతి,28మార్చి (క్రాంతిన్యూస్): యాదవ కార్పొరేషన్ కు తిరుపతి టిడిపి బిసి నాయకులు మాజీ తుడా చైర్మన్ జి నరసింహ యాదవ్ రాష్ట్ర చైర్మన్ గా ఏప్రిల్ 2వ తేదీన విజయవాడలో జరుగు ప్రమాణ స్వీకారం మహోత్సవానికి పార్టీ నాయకులు కార్యకర్తలు బీసీ కుల సంఘ నాయకులు భారీగా తరలిరావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగన్నాథం పిలుపునిచ్చారు.గురువారం స్థానిక మన తిరుపతి ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో తిరుపతి టిడిపి బీసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏప్రిల్ రెండవ తేదీన ఉదయం 9 గంటలకు యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా గొల్ల నరసింహ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవం కు బీసీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలిరావాలని రజక సంఘం, గాండ్ల సంఘం, యాదవ సంఘం,నాయి బ్రాహ్మణ సంఘం, మత్స్యకారుల సంఘం, వడ్డెర సంఘం, వన్నెకుల క్షత్రియ సంఘం, పట్టు శాలి సంఘం, శాలివాహన సంఘ నాయకులు

హాజరు కావాలని టిడిపి బీసీ నాయకులు పిలుపునిచ్చారు.




# మమత అకాండమీ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ హాస్పిటల్ వారు

## 2019 మొదటి బ్యాచ్ గ్రాడ్యుయేషన్ కార్యక్రమం



కుత్బుల్లాపూర్,28 మార్చి (క్రాంతిన్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మొదటి బ్యాచ్ (2019) గ్రాడ్యుయేషన్ రోజును ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అథితులుగా కేఎన్ఆర్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నంద కుమార్ రెడ్డి, మమతా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పువ్వాడ అజయ్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పువ్వాడ నయన్ రాజ్, డీన్ డాక్టర్ పీ హరి కృష్ణ, మెడికల్ సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ పటేల్, డిప్యూటీ మెడికల్ సూపర్ంటెండెంట్ డాక్టర్ ఈ ప్రణీత్ కుమార్, కాలేజి వైస్ ప్రిన్సిపుల్స్ డాక్టర్ బి నవీన్ కుమార్, డాక్టర్ పోకల నవీన్ , వివిధ విభాగాల అధ్యాపకులు, మెడికల్ గ్రాడ్యుయేట్స్ వారి తల్లితండ్రులు పాల్గొన్నారు. సుమారు 133 మంది మెడికల్ గ్రాడ్యూయేట్స్ పట్టాలు అందుకున్నారు.

అదే విధంగా మమతా నర్సింగ్ కళాశాల వారు, నర్సింగ్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమం కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షంషాద్ బేగం, నర్సింగ్ సూపర్ంటెండెంట్ శశికళ, వివిధ విభాగాల అధ్యాపకులు, నర్సింగ్ విద్యార్థులు వారి తల్లితండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 42 నర్సింగ్ విద్యార్థులు పట్టాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు





# ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రతీ ఒక్కరికి అందుబాటులో

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, 28 మార్చి (క్రాంతిన్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు మర్యాద పూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికై పాటుపడుతూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు



# కన్నవరం భాస్కర్ ను వెంటనే అరెస్ట్ చేయాలి

సత్యవేడు,28మార్చి (క్రాంతిన్యూస్): సత్యవేడు మండల పరిధిలోని గన్నవరం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ బొలెరో వాహనంతో స్కూటర్పై వెళుతున్న సారధి ,ఉదయ్, భరత్, పవన్ నలుగురు యువకులని కావాలనే వేగంగా వచ్చి గుద్ది పారిపోయినట్టు బాధితుల తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అతి వేగంగా వచ్చి స్కూటర్పై వెళ్తున్న పవన్, సారథి ,ఉదయ్, భరత్ లకు తీవ్ర గాయాలవడంతో హుటాహుటిన పెద్ద ఆస్పత్రికి తరలించారు అంటూ బాధిత తల్లిదండ్రులు మీడియా తెలిపారు.

కన్నవరం చెందిన భాస్కర్ని ఇప్పటివరకు పోలీసులు అదుపులోకి తీసుకోలేదని అందుకే వీరు కుప్పం నుండి గ్రామస్తులతో సుమారు 150 మంది తమ బంధువులతో పోలీస్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టామని వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అతని అరెస్ట్ చేయాలంటూ నిరసన చేపట్టామంటూ మీడియా తెలిపారు.

ఈ విషయంపై స్పందించిన సీఐ మురళి నాయుడు బాధితులతో మాట్లాడుతూ 24. 3. 2025 తారీకు నాడునే పూర్తి విచారణ చేపట్టి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేపట్టిన జరిగిందంటూ అదుపులోకి తీసుకోవడం జరిగిందంటూ బాధితులకు తెలిపారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని అతని శిక్ష పడే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకున్నామని ఆయన బాధితులకు నాతో చెప్పారు.

సిఐ మురళి నాయుడు ఇచ్చిన హామీతో యువకుల తల్లిదండ్రులు గ్రామస్తులు స్థానికులు నిరసన కార్యక్రమాన్ని విరమించి వెళ్లారు.

# ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ కు

## మంత్రి పదవి కేటాయించాలి

### కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్



నర్సింహులపేట,28 మార్చి (క్రాంతిన్యూస్): డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కు మంత్రి పదవి కేటాయించాలని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం టీజీ 24 మీడియాతో ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల వెంట ఉండి ప్రజా సమస్యలు తెలుసుకొని డోర్నకల్ గడ్డపై అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఆషామాషి కాదని అధిష్టానం దీన్ని గుర్తించాలని కోరారు.ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కు తప్పకుండా మంత్రి పదవి కేటాయించాలని కార్యకర్తలు మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారని, కాంగ్రెస్ పార్టీ అందజేస్తున్న సంక్షేమ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకువెళ్తారని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి సేవ చేస్తున్న ప్రజా ప్రతినిధులను టిపిసిసి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించాలని కోరారు.

# మస్జిద్ ఏ–ఆక్స నూతన కమిటీ ఎన్నిక

ఇనుగుర్తి, 28 మార్చి (క్రాంతిన్యూస్): ఇనుగుర్తి మండల కేంద్రంలోని మస్జిద్ ఏ– ఆక్స నూతన కమిటీని ముస్లిం సోదరులు గురువారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో సదర్ సహాబ్ గా మహమ్మద్ నబి, నయిబ్ సదర్ గా మహమ్మద్ అమీర్, గౌరవ అధ్యక్షులుగా తాజుద్దీన్ ఖాన్, అమీర్, కార్యవర్గ సభ్యులుగా ఖలీల్ షేక్,యాకూబ్ పాషా, జలీల్, సలీం, మహమ్మద్ భాష, హాకీమ్ యాకూబ్ పాషా, అమీర్ లను ఎన్నుకున్నారు.



# అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను కూల్చేయ్యండి

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్




కుత్బుల్లాపూర్, 28 మార్చి (క్రాంతిన్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ లో అనుమతులు లేకుండా ప్రభుత్వ ప్రైవేటు భూములలో అనేక నిర్మాణాలు వెలుస్తున్నాయని, వీటివల్ల ప్రభుత్వం ఆదాయానికి గండిపడటమే కాకుండా రానున్న రోజుల్లో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని కాబట్టి సర్కిల్లో అక్రమంగా నిర్మాణం అవుతున్నటువంటి ఇండ్లను అదేవిధంగా మున్సిపల్ పర్మిషన్ ప్రకారం రెండంతస్తులు కాకుండా ఒక్కొక్కరు నాలుగు, ఐదు అంతస్తులను నిర్మిస్తున్నారని, అంతేకాకుండా కొంతమంది రోడ్డుపైకి గల్లీల లోపలికి స్లాబులు వేసి అంబులెన్సులు, ఫైర్ కంట్రోల్ వాహనాలు లాంటివి రాలేని పరిస్థితి ఏర్పడ్డాయని, గత ప్రభుత్వ హాయంలో ఇటువంటి నిర్మాణాలు రాజకీయ లేక ప్రజాప్రతినిధుల అండ తో బాగా వెలిశాయని నేడు అదే కొనసాగుతుందని దానిని వెంటనే అరికట్టాలని నేడు సిపిఐ నాయకత్వం గాజులరామారం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి, కుత్బుల్లాపూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ నరసింహ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.

ప్రతినిత్యం ఏదో ఒక విధంగా మున్సిపల్ సిబ్బంది అన్ని ప్రాంతాలలో పర్యటిస్తూనే ఉంటారని అటువంటి సమయంలో వారి దృష్టికి వచ్చినటువంటి అక్రమ నిర్మాణాలను తెలుసుకొని ఎవరు ఫిర్యాదు చేసినా చేయకపోయినా వెంటనే ఆ నిర్మాణదారునికి నోటీసులు పంపించి తగు చర్యలు తీసుకోవాలని ఒకవేళ అలాంటి చర్యలు తీసుకోకపోతే ఆ నిర్మాణదారులతో కుమ్మక్కు అయిన మున్సిపల్ అధికారులు అయ్యారని సిపిఐ భావిస్తే మాత్రం దానిపైన మున్సిపల్ జోనల్ కమిషనర్ కి అధికారుల పైనే ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కొంతమంది కిందిస్థాయి మున్సిపల్ సిబ్బంది నిర్మానుదారులతోటి ఫిర్యాదు చేసిన వారి సమాచారాన్ని ఇచ్చి వారితో మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పడం వల్ల కొంతమంది దళారులు అదేపనిగా నిర్మాణాల పైన ఫిర్యాదు చేసి ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేసి అందులో కొంత మొత్తం ఆ సిబ్బంది కూడా ఇస్తున్నారని ప్రజలు భావిస్తున్నారని అన్నారు.

కావున మున్సిపల్ సిబ్బందికి అందరికీ సరైన ఆదేశాలు జారీ చేసి అటువంటి అక్రమాలకు పాల్పడకుండా భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని అక్రమ నిర్మాణాలను అరికట్టాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, గుట్ట శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, ప్రభాకర్, జంబు, తదితరులు పాల్గొన్నారు.

# నందిగామకి త్వరలో 25 నుంచి 50 పడకల ఆయుష్ పరిశోధన ఆసుపత్రి

### ఎంపి కేశినేని శివనాథ్ ప్రశ్నకు కేంద్ర మంత్రి ప్రతాపరావు గణపత్రావ్ జాదవ్ బదులు



విజయవాడ 28 , మార్చి,(క్రాంతిన్యూస్): నందిగామలో 25 నుంచి 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ ఏర్పాటు కి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపిస్తే తక్షణం ఆమోదం తెలుపుతామని కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) ప్రతాపరావు గణపత్రావ్ జాదవ్ లోక్ సభలో శుక్రవారం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు.. ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కోరినట్లు నందిగామలో ఏర్పాటు చేయబోయే ఆయుష్ రీసెర్చ్ హాస్పటల్ లో ఆయుర్వేదం, యునాని, హెూమియోపతి, నేచురోపతి విభాగాలకు చెందిన డాక్టర్లు, మందులను కూడా అందుబాటులో వుంచటం జరుగుతుందన్నారు.ప్రశ్నోత్తరాల సమయంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) నేషనల్ ఆయుష్ మిషన్ (%చీూవీ%) కింద నందిగామలో ఆయుర్వేదం, యునాని, హెూమియోపతి, నేచురోపతి విభాగాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ ను స్థాపించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రశ్నించారు.అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా 3000కి పైగా ఆయుష్ ఆసుపత్రులు స్థాపించబడ్డాయని, ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018లోనే నందిగామలో 25 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ పరిశోధనా ఆసుపత్రి కోసం ఆయుష్ శాఖకు భూమిని కేటాయించిందని తెలియజేశారు. ఇటీవల నిర్వహించిన ఒక సర్వే లో స్థానిక ప్రజలు 60-65% శాతంమంది ఆయుష్ చికిత్సలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపిందని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖకు నందిగామలో 25 నుంచి 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ ఏర్పాటు కి సంబంధించి ప్రతిపాదనలు వీలైనంత త్వరగా పంపించేందుకు కృషి చేస్తానని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఒక ప్రకటనలో తెలిపారు.

# అమరావతిలో సిద్ధమవుతున్న సిఎఫ్ఎస్ఎల్



ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతితో మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు శరవేగంగా రూపుదిద్దుకుంటోంది. హత్యలు, అత్యాచారాలు, దొంగతనాలతోపాటు నార్కొటిక్, సైబర్ వంటి నేర పరిశోధనల్లో ఆధారాలను గుర్తించడంలో కీలకమైన సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (CFSL) ఇక్కడ ఏర్పాటవుతోంది. తుళ్లూరు సమీపంలోని N-14 రోడ్డు వెంబడి ఐదెకరాల విస్తీర్ణంలో దీన్ని నిర్మిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సుమారు రూ.400 కోట్ల వ్యయంతో దీన్ని నిర్మిస్తున్నాయి.

# భక్తుల కోసం వేసవి ఏర్పాట్లు

విజయవాడ 28 , మార్చి,(క్రాంతిన్యూస్): విజయవాడ కొండపై కొలివితీరియున్న అమ్మవారి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యార్థం వేసవి సందర్భంగా పలు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి కె. రామచంద్ర మోహన్ తెలిపారు.రాజగోపురం ప్రాంగణం, ప్రాకార మండపం ప్రాంతం వంటి ప్రధాన ప్రాంతాలు, భక్తులు వేచి ఉండే ప్రదేశాల్లో చలువ పందిర్లు, ఎండ వేడిమికి భక్తుల కాళ్ళు కాలకుండా వైట్ కూలింగ్ పెయింట్ వేయించడం, ఇప్పటికే మంచి నీటి సరఫరా చలి వేంద్రాలు ప్రారంభం చేయగా,ఉగాది నుండి ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభం చేస్తున్నట్టు పేర్కొన్నారు.



# లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా ను కలిసిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

విజయవాడ 28 , మార్చి,(క్రాంతిన్యూస్): విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్ సభ స్పీకర్ ఓంబిర్లాను శుక్రవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ప్రసాదం అందజేశారు. ఇటీవల ఏర్పాటు చేసిన కమిటీ ఆన్ అబ్సెన్స్ ఆఫ్ మెంబర్ ఫ్రమ్ ది సిట్టింగ్ ఆఫ్ ది హౌస్ లో సభ్యుడిగా తనని నియమించినందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ధన్యవాదములు తెలిపారు.



# కేసులున్న వైసీపీ నేతలకు "అనారోగ్యం".



విజయవాడ 28 , మార్చి,(క్రాంతిన్యూస్): వైసీపీ నేతలకు హెల్త్ అసలు బాగుండటం లేదు. అనారోగ్యంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారిలో ఎక్కువ మంది కేసులు ఉన్నవారే. ఇంకా చెప్పాలంటే ఏ క్షణమైనా పోలీసులువస్తారని తలుపులు కొడతారని బయపడేవారే. విచిత్రం ఏమిటంటే వారి అనారోగ్యాన్ని చూపించి మరికొందరు ముందస్తు బెయిల్స్ కోసం ప్రయత్నాలు చేయడం. ఈ వైసీపీ నేతల అనారోగ్యం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది.
కొడాలి నాని గ్యాస్టిక్ ట్రబుల్ తో ఆస్పత్రిలో చేరారు. ఇన్ పేషంట్ గా చేరి రకరకాల పరీక్షలు చేయించుకున్నారు. ఆయనకు గుండెనొప్పి అని ప్రచారం జరిగింది. నిజానికి కొడాలి నాని ఆస్పత్రిలో ఇన్ పేషంట్ గా చేరింది.. గుండెనొప్పితో కాదని పూర్తి స్థాయి పరీక్షల కోసమేనని చెబుతున్నారు. గుండెల్లో బ్లాక్స్ ఉన్నాయని ప్రచారం చేయించుకున్నారు. అయితే ఆయన ఆ రిపోర్టుతో డిశ్చార్జ్ అయ్యారు. నిజానికి కొడాలి నానిపై గుడివాడలో నమోదైన కొన్ని కేసుల్లో ఆయన ప్రమేయంపై ఆధారాలు సేకరించారు. కొంత మంది ఖాతాల్లో డబ్బులు వేసి చివరికి తన ఖాతాల్లోకి మళ్లించుకున్నట్లుగా గుర్తించారు. ఇక అరెస్టు ఖాయమని అనుకున్న సమయంలో ఈ ఆస్పత్రి ఎపిసోడ్ జరిగింది. లిక్కర్ స్కాంలో ప్రధానంగా వినిపిస్తున్న మిథున్ రెడ్డి, భూ, గనుల వ్యవహారాల్లో దోపిడీకి పాల్పడినట్లుగా ఆరోపణలు ఎదుర్కొన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కూడా సమస్యలు వచ్చాయి. పెద్దిరెడ్డి కిందపడి చేయికి సర్జరీ చేయించుకున్నారు. ఆయన సర్జరీని చూపించి హైకోర్టులో ఇంకా తన పేరు నమోదు కానీ లిక్కర్ కేసులో మిథున్ రెడ్డి బెయిల్ తెచ్చుకున్నారు. వీరి అనారోగ్యం వ్యవహారాలు.. వెంటాడుతున్న కేసులు చూసి ఇదేదో తేడాగా ఉందని రాజకీయవర్గాలు ఆశ్చర్యపోతున్నాయి.


# మాజీ మంత్రి రజిని పై మరో కేసు?



విజయవాడ 28 , మార్చి,(క్రాంతిన్యూస్): మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజినిపై పోలీసులకు మరో ఫిర్యాదు అందింది. గతంలో ఆమె అక్రమాలను ప్రశ్నించిందుకు తన ఇంటిపై దాడి చేశారని, తన కుటుంబాన్ని మానసి కంగా హింసించారని చిలకలూరిపేటకు చెందిన రావు సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇప్పటికే స్టోన్రక్రషర్స్యజమానిని బెదిరించి డబ్బుగుంజారనే ఆరోపణలతో రజిని, మరో నలుగురిపై ఏసీబీ (%ూజదీ%) కేసు నమోదు చేసింది. ఆ కేసులో రజిని ముందస్తు బెయిలు కోసం హైకోర్టును ఆశ్రయించారు. నిన్న ఆ కేసు విచారణకు రాగా న్యాయస్థానం విచారణ ఏప్రిల్ 2కి వాయిదా వేసింది. పల్నాడు జిల్లా యడ్లపాడు లోని లక్ష్మీబాలాజి స్టోన్ క్రషర్స్‌కు చెందిన నల్లపనేని చలపతిరావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈకేసు నమోదు చేశారు. తాజాగా ఆమెపై మరో ఫిర్యాదు అందడం కలకలం రేకెత్తిస్తోంది. 2022 ఏప్రిల్లో రజిని మనుషులు తన ఇంటిపైకి వచ్చి దాడి చేశారని, ఇంట్లో వారిని భయభ్రాంతులకు గురి చేశారని సుబ్రహ్మణ్యం ఫిర్యాదు చేశారు. అప్పట్లోనే తాను ఫిర్యాదు చేయగా.. నామమాత్రంగా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. రజిని, ఆమె మరిది గోపిపై కేసు నమోదు

# తానా సభలకు మంత్రి పార్థసారిదికి ఆహ్వానం"

విజయవాడ 28 , మార్చి,(క్రాంతిన్యూస్): అమెరికా లోని డెట్రాయిట్‌లో జులై 3 4 5 తేదీలలో జరిగే తానా మహాసభలకు హాజరు కావలసిందిగా రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార,పౌర సంబందాల శాఖ మంత్రి కోలుసు పార్థసారథి ని మహాసభల ఆహ్వాన కమిటీ ఆహ్వానపత్రాన్ని అందించింది.శుక్రవారం ఆహ్వాన కమిటీ సభ్యులు పాతురి.నాగభూషణం,జయరాం కోమటి, శ్రీ శ్రీనివాస్ చందు తదితరులు విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ని కలిసి మహాసభలకు తప్పకుండా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.మహా సభలు ఘనంగా జరగాలని,ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి ప్రయత్నం చేస్తానని మంత్రి కమిటీ సభ్యులకు తెలియ చేసేరు.



# వైన్ షాప్ లో తాగుతున్నారు


**సమీపంలోని ఇళ్లలోకి దూరుతున్నారు**
**రోడ్ మీద నానా యాగీ చేస్తున్నారు**
**పేరుకు వైన్ షాపే అయినా బార్ షాప్ లా మార్చేశారు**
**ప్రధాన రోడ్ లో షాప్... అక్కడే తాగడం...అక్కడే కక్కడం....ఇంకా మూత్ర విసర్జనలు....భరించలేని కంపు....ఇంకా ఇలా చెప్పుకుంటూ పోతే...ఎన్నో..**

విజయవాడ 28 , మార్చి,(క్రాంతిన్యూస్): ఇదంతా ఉండవల్లి కూడలి నుండి తాడేపల్లి వైపు వెళ్ళేటప్పుడు, ప్రధాన రోడ్ పక్కనే ఏర్పాటు చేసిన వైన్ షాప్..చుట్టుపక్కల నివసిస్తున్న మహిళల ఆవేదన ఇది...కొద్ది నెలల క్రితం వైన్ షాప్ ఏర్పాటు చేసే ముందు...మహిళలు వద్దన్నా....ఆ షాప్ దక్కించుకొంది.. అధికార పార్టీ నాయకులు కావడంతో, స్థానికంగా ఉండే కొంతమంది అంటే...అదే అధికార పార్టీ కి చెందిన నాయకులు.. తొలుత హడావుడి చేసి....వారికి కావాల్సిన ప్రతిఫలాలు అందుకుని... స్థానిక మహిళలను బుజ్జగించి....దగ్గరుండి మరి షాప్ తెరిపించారని...అందరికి తెలిసినవిషయమే....ఇప్పుడేమో...పరిస్థితి ఇలా....అదే మహిళలు నేడు రోడ్ ఎక్కి...తమ ఆవేదన ను బహిరంగంగా వ్యక్త పరచడమే కాకుండా.... తహశీల్దార్ కార్యాలయంలో, పోలీసు స్టేషన్ లో, సదరు వైన్ షాప్ తొలగించాలని డిమాండ్ చేస్తూ... శుక్రవారం వినతిపత్రాలు అందజేశారు స్థానిక మహిళలు మాట్లాడుతూ... ఆ షాప్ లో కేవలం మందు(మద్యం) , కొనుక్కొని తీసుకు వెళ్లిపోతారని... తమని నమ్మబలికారని, ఇప్పుడేమో అక్కడే తాగుతూ, తూలుతూ తిరిగే మందు బాబుల మధ్య, ప్రయాణించాలంటే మహిళలు, చదువుకొనే ఆడ పిల్లలు, ఇబ్బందులు పడుతున్నామని...ఆవేదన వ్యక్తంచేశారు.ఆ వైన్ షాప్ ను తొలగించకుంటే....ధర్నా చేయడనికి ఐనా సిద్ధమేనని, మహిళలుహెచ్చరిస్తున్నారు.అధికార పార్టీ నాయకులకు చెందిన, ఆ వైన్ షాప్ విషయంలో అధికారులు ఏ చర్యలు తీసుకుంటారో....చూడాలి









# 30న పి-4 విధానం ప్రారంభానికి అమరావతిలో శరవేగంగా ఏర్పాట్లు



విజయవాడ 28 , మార్చి,(క్రాంతిన్యూస్): ఈనెల 30వ తేది ఆదివారం మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయం వెనుక పి-4 విధానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంచనంగా ప్రారంభించ నున్న నేపథ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లు శరవేగంగాజరుగుతున్నాయి.పి-4 (ప్రభుత్వ,ప్రవేట్,ప్రజల,భాగస్వామ్యం)తో సమాజంలోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఈకార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది.ముఖ్యంగా సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుండి పైకి తీసుకురావాలనే ఆశయంతో పి-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.ఇప్పటికే ఈ పీ4 విధానంపై ప్రభుత్వం ప్రజల నుంచి సూచనలు,సలహాలు స్వీకరించడం జరుగుతోంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పి-4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉగాది పర్వదినం నాడు అమరావతి వేదికగా నిలవనుంది.30వ తేదీ సాయంత్రం 5గం.ల నుండి రాత్రి 7గం.ల వరకూ ఈకార్యక్రమం జరగనుంది.ఈకార్యక్రమానికి వచ్చే వారందరినీ ఆదివారం మధ్యాహ్నం 3గం.ల లోపు వేదిక వద్దకు తీసుకు వచ్చేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుండి స్వయం సహాయక సంఘాలు,విద్యార్ధులు,రైతులు,ఉపాధి కూలీలను ఆహ్వానించి ప్రత్యేక బస్సులు ద్వారా తీసుకురానున్నారు.సుమారు 13వేల మందిని ఈకార్యక్రమానికి తరలించనుండగా సమీప జిల్లాలైన ఏలూరు,కృష్ణా,ఎన్టిఆర్,గుంటూరు జిల్లాల నుండి సుమారు 7వేల మందిని, పల్నాడు,తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల నుండి కనీసం 500 మంది వంతున మిగతా జిల్లాల నుండి 300 మంది వంతున,దూర ప్రాంత జిల్లాలైన మన్యం,అల్లూరి సీతారామరాజు, చిత్తూరు,అన్నమయ్య,కర్నూల్,అనంతపురం,శ్రీ సత్యసాయ జిల్లాల తీసుకురాన్నున్నారు. ఇందుకు అవసరమైన ఆర్టీసీ బస్సులను ఆయా జిల్లాల నుండి అందుబాటులో ఉంచారు. బస్సులు ద్వారా సురక్షితంగా కార్యక్రమానికి తీసుకువచ్చి తిరిగి గమ్య స్థానాలకు చేర్చేందుకు వీలుగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది.ప్రజలను తరలించే ప్రక్రియను రాష్ట్ర స్థాయి నుండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయిలో స్టాంప్స్ అండి రిజిస్ట్రేషన్ శాఖ ఐజి హరినారాయణను మరో ముగ్గురు ఉన్నతాధికారులను ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించింది.అలాగే ప్రతి జిల్లాకు ఒక నోడలు అధికారిని,ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారిని నియమించారు.అమరావతికి సమీప జిల్లాల నుండి తరలించే వారిని అదే రోజు ఉదయం బయలు దేరే విధంగా చూసుకుని వారికి అల్పాహారం,మధ్యాహ్న భోజనం,రాత్రి భోజన ఏర్పాట్లు,దూర ప్రాంత జిల్లాలకు చెందిన వారు ఒక రోజు ముందే బయలుదేరాల్సి ఉన్నందున రెండు రోజులకు తగిన వసతి ఏర్పాట్లు చేయనున్నారు. కాగా సభా వేదిక వద్ద ఇప్పటికే ఏర్పాట్లన్నీ శరవేగంగా జరుగుతున్నాయి ముఖ్యంగా సభా ప్రాంగణంలో వాటర్ ప్రూఫ్ జెర్మన్టెం ట్లుఏర్పాటు,గ్రౌండ్ చదును చేసే ప్రక్రియ జరుగుతోంది.అలాగే సభా వేదిక వద్ద పనులు,విఐపిలు,ఇతర వాహనాల పార్కింగ్ తదితర ప్రాంతాలను జెసిబిలతో చదును చేసే పనులను యుద్ధప్రాదిపతికన నిర్వహిస్తున్నారు

# ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి కేటాయించాలి

✦రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనం దొంతి ✦మంత్రి పదవికి ఎమ్మెల్యే దొంతి అర్హుడు ✦పార్టీకి చేసిన త్యాగాన్ని హైకమాండ్ గుర్తించాలి ✦టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్

చెన్నారావుపేట,28 మార్చి (క్రాంతిన్యూస్): తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాలని చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి మంత్రి పదవి కేటాయించాలని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు.

శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నోవ్యాయ ప్రయాసాలు ఒడిదుడుకులను అనుభవిస్తూ నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్ గా డిసిసిబి చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసి పిసిసి సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి నిబంధత క్రమశిక్షణ కమిట్మెంట్ కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం జీవితాన్ని దార పోసి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వారు చేపట్టిన పాదయాత్రలో చురుకైన పాత్ర పోషించి 2004 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల పొత్తులో భాగంగా నర్సంపేట టికెట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించితే కలత చెందకుండా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను ఏకతాటిపై నడిపించి లక్ష్మారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించాడని 2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి కొద్దిపాటి తేడాతో ఓటమి చెందినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారని 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంతి మాధవరెడ్డి టికెట్ కేటాయించకుండా మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మరియు నియోజకవర్గ ప్రజల బలమైన కోరికతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్రవ్యాప్తంగా దొంతి మాధవరెడ్డి ప్రభంజనం సృష్టించారని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు నీతిమాలిన రాజకీయాలు చేస్తూ పదవుల కోసం జంపుజిలానిలుగా మరి టిఆర్ఎస్ పార్టీలో కిరాయిప్పులకు పాల్పడుతుంటే అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వతంత్ర ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారిని టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించినప్పటికీ మంత్రి పదవి ఇస్తామని కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఆఫర్లు చేసిన ఆశపడకుండా కాంగ్రెస్ పార్టీని వీడకుండా మాతృ పార్టీపై ప్రేమతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఢిల్లీలో చేరి తన రాజకీయ నిబద్ధతను చాటుకోవడం జరిగిందని గుర్తు చేశారు 2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తూ అప్పటి అధికార పార్టీ ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన నిఖర్సగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన గొప్ప గొప్ప నాయకుడు దొంతి మాధవరెడ్డి గారు 2018 ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్రను ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా



ముందుండి నిర్వహిస్తూ ముందుకు నడపారన్న విషయాన్ని గుర్తు చేశారు 2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ కోసం నిలబడే వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడని దాదాపు నర్సంపేట నియోజకవర్గం ఏర్పడి 45 ఏళ్ల చరిత్రలో చేతి గుర్తుపై గెలిచిన దాఖలాలు లేకపోగా మొదటిసారి నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై గెలిచి చరిత్ర తిరిగరాశాడన్నారు కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం పార్టీలు ఫిరాయింపులు చేసిన వారికి కొత్తగా వివిధ పార్టీల నుండి పదవుల కోసం పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులను ఇవ్వడం వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గుర్తించి మంత్రి పదవి ఇవ్వకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను నిరాశకు గురి చేయడం సరికాదని వారు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో రాజకీయ నిబద్ధతకు నిదర్శనం సీనియార్టీ సమర్థత అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలను పార్టీని కంటికిరెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మంత్రి పదవిని కట్టబెట్టి కాంగ్రెస్ పార్టీ వీడకుండా టిఆర్ఎస్ పార్టీ ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన నాటి త్యాగాన్ని గుర్తించి మంత్రి పదవి ఇచ్చి గౌరవించి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారికి న్యాయం జరుగుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పనిచేసిన ప్రతి నాయకుడికి న్యాయం చేకూరుతుందనే నమ్మకాన్ని కల్పించడంతో పాటు పార్టీని నమ్ముకుని దశాబ్ద కాలంగా పార్టీ కోసం ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంత్రి పదవి ఇచ్చి నర్సంపేటకు మంత్రి పదవి వస్తుందని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు న్యాయం చేయాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేయడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్, బీరం భరత్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, పున్నం రాజు, భూక్య గణేష్, కొత్తగట్టు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు..

## ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి
## రాజీవ్ యువ శక్తి స్కీంలో ప్రాధాన్యత ఇవ్వాలి

కేసముద్రం,28 మార్చి (క్రాంతిన్యూస్): కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని ఈరోజు కేసముద్రం మండల తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ,



తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరినీ ప్రభుత్వం తరపున స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి సత్కరించాలి తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, 10 లక్షల పరిహారం అందించి ఆదుకోవాలి ప్రభుత్వం ద్వారా గుర్తించిన ఉద్యమకారులకు మండల కేంద్రంలో 250 చదరపు గజాల నివాస స్థలము కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలి

నెలకు 25 వేల రూపాయలు పింఛన్ అందించాలి అర్హత గల ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి ఉద్యమకారులందరికీ ప్రభుత్వ ధ్రువీకరణ పత్రం మరియు గుర్తింపు కార్డులు అందించాలి రాజీవ్ యువ శక్తి స్కీంలో ప్రాధాన్యత ఇవ్వాలి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, విద్యార్థి, యువజన జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, చిట్యాల వీరన్న, మోడెం రవీందర్ గౌడ్, దార్ల రామ్మూర్తి, శివారపు శ్రీధర్, వేల్పుల రేవంత్, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, జనిగల పరమేశ్వర్, వంగాల అశోక్, షేక్ ఇమాం, గాడిపెల్లి వెంకట్ ఖన్నా పాల్గొన్నారు.

## అల్లం బాలకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

గీసుకొండ,28 మార్చి (క్రాంతిన్యూస్): గీసుగొండ మండలంలో అల్లం బాలకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఇస్లాం మతస్తులకు రంజాన్ చాలా పవిత్రమైన



మాసం, ఈ మాసంలోనే కురాన్ అవతరించినట్లు ముస్లింలు నమ్ముతారు. రంజాన్ మాసంలో ఉపవాసం ఉండడం ఇస్లాం యొక్క ఐదు స్తంభాలలో ఒకటి, ఉపవాసం దానధర్మాలు మరియు ప్రార్థనల ద్వారా ఆధ్యాత్మిక శుద్ధిని పొందడం రంజాన్ ముఖ్య ఉద్దేశం. రంజాన్ మాసంలో సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ముస్లింలు ఆహారం, నీరు, మరియు ఇతర భౌతిక కోరికలకు దూరంగా ఉంటారు సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని విరమించే భోజనాన్ని ఇఫ్తార్ అంటారు. కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో కలిసి ఇఫ్తార్ చేయడం సాధారణం రంజాన్ మాసం ముస్లింలకు



ఆధ్యాత్మికంగా చాలా ప్రాముఖ్యమైనది. ఇది సహనం దాతృత్వం, మరియు ఆధ్యాత్మిక చింతనను ప్రోత్సహిస్తుంది. ఈ కార్యక్రమంలో వీరగోని రాజ్ కుమార్, రడం భరత్, డోల చిన్ని, పిఎసిఎస్ చైర్మన్ రడం శ్రీధర్, పొగాకు బిక్షపతి, దౌడు సునీల్, మాజీ సర్పంచ్ దౌడ్ బాబు, కోల కుమారస్వామి, రజనీకాంత్, యండి ఖలీల్ పాషా, యండి చాంద్ పాషా, యండి సయ్యద్ బాషా, యండి ఇంతియాజ్, ఎస్కే తహరిల్ల, యండి అఫ్రోజ్,యండి రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందేవిధంగా చూడాలి: జడ్పీ సీఈవో రాంరెడ్డి

గీసుకొండ:28 మార్చి (క్రాంతిన్యూస్): ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అదేవిధంగా పంచాయితి కార్యదర్శులు కృషి చేయాలని వరంగల్ జిల్లా పరిషత్ సీఈవో రాంరెడ్డి అన్నారు. మండలములో పైలెట్ గ్రామంగా ఎంపిక చేసిన కోనాయమాకుల లో ఇండ్ల నిర్మాణాలను మండల అధికారులతో కలసి శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో



పంచాయితి కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేస్తే ఉద్యోగులుగా మనం ఆత్మ సంతృప్తిని చేందుతామని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వంటి కార్యక్రమాల్లో క్షేత్ర స్థాయిలో పంచాయితి కార్యదర్శులు పూర్తిగా వెరిఫికేషన్ చేసిన తరువాతనే సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు. కూలీలకు ఉపాధి ని కల్పిస్తేనే గ్రామాల్లో మెటీరియల్ పనులు చేయటానికి అవకాశం వుంటుందన్నారు. రాజీవ్ యువ వికాసం స్కీం కు సంబంధించి గ్రామాల్లో యువతకు అవగాహన కల్పించాలన్నారు. వచ్చే నెల 4వ తారీఖున పరకాల పట్టణం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి జి.కల్పన తెలిపారు.

పరకాల నియోజకవర్గం లో ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి 12 వేల మందికి గీసుకొండ మండల పరిధి లోని కాకతీయ మేఘ టెక్స్ టైల్ పార్క్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి శిక్షణా కేంద్రా లను ఏర్పాటు చేశారని,5 సంవత్సరాలలో యువత స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా స్థిర పడే విధంగా ఎంఎల్ కృషి చేస్తున్నట్లు తహసిల్దార్ యం.డి రియజుద్దిన్ తెలిపారు.రాజీవ్ యువ వికాసం లో యువతి,యువకులు, దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ వి.కృష్ణవేణీ కోరారు. ఈ కార్యక్రమములో హౌసింగ్ పిడి వి.గణపతి, డి ఈ కిషన్, ఎంపీఓ అడేపు ప్రభాకర్, ఏపీఎం సురేష్ కుమార్, ఎపిఓ చంద్ర కాంత్, ఈసి పంచాయితి కార్యదర్శులు హేమలత, శ్రీధర్, శంకర్ రావు, కళ్యాణి, సునిత తదితరులు పాల్గొన్నారు.

## కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా ఆధ్వర్యంలో కొయ్యాడ భవాని కుటుంబానికి
## 20వేల రూపాయల ఖరీదు గల కుట్టు మిషన్, గార్మెంట్స్ సహాయం

చిల్పూర్,28 మార్చి (క్రాంతిన్యూస్): శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన కొయ్యాడ భవాని భర్త నరేష్ వయసు 30 సంవత్సరాలు భర్త నరేష్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీదనుండి కిందపడి అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. భవాని అతి చిన్న వయసులో భర్తను కోల్పోయి ఇద్దరు పిల్లలతో నిరాశ్రయురాలుగా జీవనం గడుపుతున్నది. పేదరికంలో ఉన్నారని వీరికి సంబంధించిన వివరాలను తెలంగాణ గౌడ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్ ద్వారా తెలుసుకున్న. కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా టెస్ట్ సభ్యులు వెంటనే వారి కుటుంబానికి రూ.20 వేల ఖరీదు గల కుట్టు మిషన్, గార్మెంట్స్ ను సాయం చేశారు. గడ్డం రాజు గౌడ్, కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా స్థానిక వాలంటీర్లు నాతి గణేష్ సహకారంతో అందజేశారు. ముందుకి వచ్చి సహాయం చేసినందుకు కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా సంస్థని తెలంగాణ గౌడ సంఘం ప్రతినిధులు, తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం తరపున కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంకటి రాజన్న గౌడ్, జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లన్న గౌడ్, చిల్పూర్ మండల అధ్యక్షులు గణగోని రమేష్ గౌడ్, బైరి పవన్ కుమార్ గౌడ్, శ్రీపతిపెల్లి గౌడ సంఘం



అధ్యక్షులు తండా వెంకటేశ్వర్లు గౌడ్, కొయ్యడ రామదాసు, రంగు రమేష్ గౌడ్, రంగు హరీష్ గౌడ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

సంగెం, 28 మార్చి (క్రాంతిన్యూస్): వరంగల్ జిల్లా సంగెం మండలం నార్లవాయి గ్రామంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ భార్య పుష్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి.చంద్రమౌళి, మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



KR TV క్రాంతి

శనివారం 29 మార్చి 2025

# ఆరోగ్య క్రాంతి

epaper.krtvnews.com

## ఉదయాన్నే నిమ్మకాయ నీటిలో చక్కెరకు బదులుగా దీన్ని కలిపి తాగితే అమేజింగ్ బెనిఫిట్స్..



హెల్త్ న్యూస్,28 మార్చి(క్రాంతిన్యూస్): ప్రతి రోజు ఒక నిమ్మకాయను నీళ్లలో పిండి, ఒక చిటికెడు బ్లాక్ సాల్ట్ ను జోడించి తాగండి. ఫలితాలు మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తాయి. బ్లాక్ సాల్ట్ జీర్ణక్రియకు అద్భుతాలు చేస్తుంది. ఉబ్బరం, ఆమ్లతను నియంత్రిస్తుంది, అజీర్ణాన్ని ఉపశమింపజేస్తుంది. ఇందులో పొటాషియం, కాల్షియం, ఇనుము, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉన్నాయి. ఈ ఖనిజాలు శరీర విధులను నిర్వహించడానికి, మొత్తం ఆరోగ్యానికి అవసరం. జీర్ణ ఎంజైముల ఉత్పత్తిని ప్రేరేపించడానికి సహాయపడుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. సాధారణ టేబుల్ సాల్ట్ తో పోలిస్తే, బ్లాక్ సాల్ట్ సోడియం కలిగి ఉంటుంది. సోడియం తీసుకోవడం పట్ల జాగ్రత్త వహించే వారికి ఇది మంచి ఆప్షన్.

నిమ్మకాయ నీళ్లు, బ్లాక్ సాల్ట్‌తో తాగడం వల్ల 7 ప్రయోజనాలు:

1. రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది

నిమ్మకాయ నీళ్లు, బ్లాక్ సాల్ట్ లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది, శరీరాన్ని బలంగా ఉంచుతుంది. రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచి, జలుబు, జ్వరం వంటి అనారోగ్యాలను ఎదుర్కొంటుంది, విషపదార్థాలను తొలగిస్తుంది.

2. హైడ్రేటెడ్ గా ఉంచుతుంది

నిమ్మకాయ నీళ్లు శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడానికి సహాయపడతాయి. హైడ్రేటెడ్ గా ఉండటం వల్ల ఆరోగ్య సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది.

3. బరువు తగ్గడానికి

షుగర్ ను బ్లాక్ సాల్ట్ తో భర్తీ చేయడం వల్ల నిమ్మకాయ నీళ్లు ఆరోగ్యకరమైన అమృతంలా మారతాయి. ఇది బరువు నిర్వహణకు అద్భుతంగా ఉంటుంది.

4. హార్మోన్ల బ్యాలెన్స్ చేస్తుంది

శాస్త్రవేత్తలు నిమ్మకాయలు ఆనందం కలిగించే హార్మోన్లను పెంచుతాయని, ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తాయని కనుగొన్నారు.

5. క్లియర్ స్కిన్ కోసం

నిమ్మకాయ నీళ్లు అధిక విటమిన్ సి కంటెంట్ కారణంగా స్పష్టమైన, మెరిసే చర్మాన్ని ఇవ్వగలవు.

6. క్యాన్సర్‌ను నివారిస్తుంది

రెగ్యులర్ గా నిమ్మకాయ నీళ్లు తాగే వ్యక్తులు క్యాన్సర్ రిస్క్ తక్కువగా ఉంటుందని అధ్యయనాలు చూపించాయి.

7. కిడ్నీ స్టోన్స్ నివారణకు

అధ్యయనాల ప్రకారం, ఈ డ్రింక్ ను రోజూ తాగడం వల్ల కిడ్నీ స్టోన్స్ రిస్క్ ను తగ్గిస్తుందని చూపించబడింది

బ్లాక్ సాల్ట్ ఏం చేస్తుంది..

బ్లాక్ సాల్ట్ దాని ప్రత్యేక ఖనిజాలతో జీర్ణక్రియకు సహాయపడుతుంది: సోడియం, పొటాషియం, ఇనుము. ఇది జీర్ణ ఎంజైముల ఉత్పత్తిని ప్రేరేపించడానికి సహాయపడుతుందని నమ్ముతారు. జీర్ణక్రియను మెరుగుపరచి, ఉబ్బరం, అజీర్ణం వంటి లక్షణాలను తగ్గిస్తుంది.

## కప్పు ఫ్రెంచ్ ఫ్రైస్ 25 సిగరెట్లు కాల్చడంతో సమానం.. వీటి వల్ల గుండెకు ఎంత రిస్కో తెలుసా..?

హెల్త్‌న్యూస్,28మార్చి(క్రాంతిన్యూస్): ఫ్రెంచ్ ఫ్రైస్ తరచుగా తినడం వల్ల ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదాలు ఉన్నాయని ఇటీవలి అధ్యయనాలు, నిపుణులు హెచ్చరిస్తున్నారు. బరువు పెరగడం, గుండె సమస్యలు, క్యాన్సర్ ప్రమాదం పెరగడం జరుగుతుందని వారు తెలిపారు. ఫ్రైయింగ్ సమయంలో ఏర్పడే ట్రాన్స్ ఫ్యాట్స్, కార్సినోజెనిక్ సమ్మేళనాలు గుండెకు హాని కలిగిస్తాయని వెల్లడించారు. ఒక సర్వింగ్ ఫ్రెంచ్ ఫ్రైస్ తినడం 25 సిగరెట్లు సిగరెట్లు కాల్చడంతో సమానమని నిపుణులు చెప్తున్నారు.



ప్రపంచవ్యాప్తంగా ప్రియమైన స్నాక్

ఫ్రెంచ్ ఫ్రైస్ ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన స్నాక్. బర్గర్లతో లేదా సింగిల్ గా ఆర్డర్ చేసుకుని తినడానికి చాలా మందికి ఇష్టమైన ఆహారం ఇది. క్రిస్పీ టెక్చర్, ఉప్పు రుచి వాటిని మరింత టేస్టీగా మార్చేస్తాయి. కానీ ఈ రుచికర ఆహారం వెనుక తీవ్ర ఆరోగ్య సమస్య దాగి ఉంది. తరచుగా తినడం ద్వారా బరువు పెరగడం, గుండె ఆరోగ్యం దెబ్బతినడం, క్యాన్సర్ ప్రమాదం పెరగడం జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

తయారీ విధానంలోని ప్రమాదం

ఫ్రెంచ్ ఫ్రైస్ అధిక ఉష్ణోగ్రతల వద్ద నూనెలో డీప్ ఫ్రై చేసి తయారు చేస్తారు. ఈ ప్రక్రియలో అనారోగ్యకర సమ్మేళనాలు ఏర్పడతాయి. ఫ్రెంచ్ ఫ్రైస్ వేయడానికి ఏ నూనె ఉపయోగించారో, ఆ నూనె ఎన్నిసార్లు తిరిగి ఉపయోగించారో తెలియదు. నూనెను పదేపదే వేడి చేయడం ద్వారా ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్స్ ఏర్పడతాయి. ఇవి గుండెకు హాని కలిగిస్తాయి. ట్రాన్స్ ఫ్యాట్స్ శరీరంలో పేరుకుపోయి కార్డియోవాస్కులర్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. దీర్ఘకాల నష్టం కలిగిస్తాయి.

ట్రాన్స్ ఫ్యాట్స్, క్యాన్సర్ సంబంధం

ఫ్రెంచ్ ఫ్రైస్ తినడం ధూమపానం కంటే హానికరం. ధూమపానం గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలకు కారణమవుతుందని తెలిసిన విషయం. కానీ ఫ్రెంచ్ ఫ్రైస్ వినియోగం కూడా తీవ్ర పరిణామాలను కలిగిస్తుంది. ఇందులోని ఉప్పు అధిక ఉప్పు రక్తపోటును పెంచుతుంది. హైపర్‌టెన్షన్ గుండె జబ్బులు, స్ట్రోక్‌కు కారణమవుతుంది. ఎక్కువ సోడియం గుండె, రక్తనాళాలపై ఒత్తిడిని కలిగిస్తుంది. కార్డియోవాస్కులర్ సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇది ధమనులు అడ్డుకోవడానికి, గుండెపోటు, స్ట్రోక్ రిస్క్ ను పెంచుతుంది. డీఎన్‌ఏను సైతం దెబ్బతీస్తాయి.

ఊబకాయంతో సంబంధం

ఫ్రెంచ్ ఫ్రైస్ లో అధిక కేలరీలు, అనారోగ్యకర కొవ్వులు, ఉప్పు ఉంటాయి. క్రమం తప్పకుండా తినడం ద్వారా బరువు పెరుగుతారు. హార్వర్డ్ T.H. చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అధ్యయనం ప్రకారం ఫ్రెంచ్ ఫ్రైస్ తినే వ్యక్తులు ఆరోగ్యకర స్నాక్స్ తినేవారితో పోలిస్తే బరువు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంది. 20 సంవత్సరాల పాటు 120,000 మందిని అనుసరించిన ఈ అధ్యయనం వేయించిన బంగాళదుంపలు తినడం నాలుగు సంవత్సరాలకు సగటున 1.5 పౌండ్ల బరువు

## ఇలా చేస్తే చిటికలో మెడ నొప్పి మాయం..

హెల్త్‌న్యూస్,28మార్చి(క్రాంతిన్యూస్): ఉదయం నిద్రలేచిన వెంటనే మెడ నొప్పి అనిపిస్తే.. ఒక్కసారిగా ఎటువంటి పని చేయకూడదు. ముందుగా నెమ్మదిగా మెడను కదిలించాలి. మెడ కండరాలను రిలాక్స్ చేయడానికి తలను మెల్లగా కుడివైపు తిప్పండి, కొన్ని సెకన్ల తర్వాత ఎడమవైపు తిప్పండి. అలాగే తలను పైకి, కిందకు కదిపితే అక్కడి కండరాలకు నెమ్మదిగా ఊరట లభిస్తుంది.




మెడ నొప్పి నుంచి ఉపశమనం పొందడానికి వేడి లేదా చల్లటి నీటితో మాయిశ్చరైజింగ్ చేయడం బాగా ఉపయోగపడుతుంది. మార్కెట్లో హాట్, కోల్డ్ కాంప్రెషన్ ప్యాక్స్ దొరుకుతాయి. వీటిని నొప్పి ఉన్న ప్రదేశంలో ఉంచితే మెడ కండరాలు నిగ్రహం తగ్గి, నొప్పి ఉపశమనం పొందుతుంది. ఇంట్లోనే చేయాలంటే, శుభ్రమైన బట్టను వేడినీటిలో ముంచి మెడపై ఉంచాలి. అలాగే చల్లని నీటిలో ముంచి కూడా ప్రయత్నించొచ్చు. రోజుకు 2-3 సార్లు ఇలా చేస్తే మెడ నొప్పి తగ్గుతుంది.

అధికంగా మెడ నొప్పి అనిపించినప్పుడు వేడి నీటితో స్నానం చేయడం మంచి పరిష్కారం. గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి స్నానం చేస్తే మెడ కండరాలు మెత్తబడతాయి. ఇది కేవలం నొప్పిని తగ్గించడమే కాకుండా.. మెడ భాగంలో రక్తప్రసరణను మెరుగుపరిచేలా చేస్తుంది. ఇలా చేయడం వల్ల వాపు కూడా తగ్గే అవకాశం ఉంది.

మెడ నొప్పి తగ్గించుకోవాలంటే.. కొబ్బరి నూనె, నువ్వుల నూనె లేదా బాదం నూనెను కొద్దిగా వేడి చేసి నొప్పి ఉన్న ప్రదేశంలో మృదువుగా మర్దన చేయాలి. మర్దన వల్ల కండరాలు మరింత శాంతించడంతో పాటు వాపు, నొప్పి తగ్గుతాయి. ఈ విధానం రాత్రి పడుకునే ముందు చేస్తే మరింత ప్రభావవంతంగా ఉంటుంది.

మెడ నొప్పి ఎక్కువ మంది అనుభవించే సాధారణ సమస్య. దీన్ని నిర్లక్ష్యం చేస్తే దీర్ఘకాలిక సమస్యగా మారే అవకాశం ఉంది. పై చెప్పిన చిట్కాలను పాటిస్తే మెడ నొప్పిని సులభంగా తగ్గించుకోవచ్చు.



క్రాంతి
శనివారం 29 మార్చి 2025

# క్రీడలు

epaper.krtvnews.com



## రోడ్ల' మీద బౌలింగ్ చేయించడం మానుకోండి: ఇంగ్లండ్ మాజీ కెప్టెన్

స్పోర్ట్స్ న్యూస్,28 మార్చి(క్రాంతిన్యూస్): సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యానికి ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ కీలక సూచనలు చేశాడు. 'రోడ్ల'పై బౌలింగ్ చేయించే వైఖరికి స్వస్తి పలకాలని.. బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తించకూడదని హితవు పలికాడు. మేటి బౌలర్లు జట్టులో ఉన్నా.. బౌలింగ్ కోసం స్పెషలిస్టు బ్యాటర్ల మీద ఆధారపడాల్సిన దుస్థితి ఇందుకు నిదర్శనమని పేర్కొన్నాడు.



కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ -2025లో సన్‌రైజర్స్ తమ ఆరంభ మ్యాచ్‌లో అదరగొట్టిన విషయం తెలిసిందే. సొంత మైదానం ఉప్పల్‌లో రాజస్తాన్ రాయల్స్‌పై 286 పరుగులు స్కోరు చేసింది. అయితే, రాయల్స్ కూడా అంత తేలికగ్గా తలవంచలేదు. 242 రన్స్ చేసింది.

రైజర్స్‌కు చేదు అనుభవం

ఇక రెండో మ్యాచ్‌లో మాత్రం రైజర్స్‌కు చేదు అనుభవం ఎదురైంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో ఉప్పల్‌లో గురువారం నాటి మ్యాచ్‌లో కమిన్స్ బృందం 190 పరుగులకే కుప్పకూలింది. మరోవైపు.. రైజర్స్ బ్యాటింగ్ పవర్ రుచిని వారికే చూపిస్తూ.. ఆట అంటే ఇట్టా ఉండాలి అన్నట్టుగా లక్నో స్టార్ నికోలస్ పూరన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు.

ఈ పవర్ హిట్టర్‌ను కట్టడి చేయాలని రైజర్స్ బౌలర్లు ఎంతగా కష్టపడినా ఫలితం లేకుండా పోయింది. 26 బంతుల్లోనే ఆరు ఫోర్లు, ఆరు సిక్సర్ల సాయంతో 70 పరుగులు సాధించాడు. ఆఖరికి కమిన్స్ అద్భుత బంతితో అతడిని వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో ఎట్టకేలకు సన్‌రైజర్స్‌కు బ్రేక్ దొరికింది. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. 16.1 ఓవర్లలోనే లక్నో లక్ష్యాన్ని ఛేదించింది.

400కు పైగా పరుగులు

ఇక తొలి రెండు మ్యాచ్‌లలో సన్‌రైజర్స్ బ్యాటర్ల గురించి పక్కనపెడితే.. బౌలర్లు మాత్రం బాధితులుగా మిగిలిపోయారు. మహ్మద్ షమీ, కమిన్స్, హర్షల్ పటేల్, ఆడం జంపా.. ఇలా జట్టులోని బౌలింగ్ విభాగం అంతా కలిసి ఇప్పటికే 400 (242, 193)కు పైగా పరుగులు సమర్పించుకున్నారు.

కాగా లక్నోతో మ్యాచ్‌లో వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కూడా బౌలింగ్‌కు రావడం గమనార్హం. అతడు ఒకే ఒక్క బంతి వేయగా ప్రత్యర్థి బ్యాటర్ ఫోర్ బాదాడు. ఈ నేపథ్యంలో కామెంటేటర్ మైకేల్ వాన్ మాట్లాడుతూ.. "ఎస్ఆర్‌హెచ్ ఇకనైనా జాగ్రత్తగా ఉండాలి.

తమ బౌలర్లు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా చూసుకోవాలి. ఎందుకంటే వాళ్లు రోడ్లమీద బౌలింగ్ చేస్తున్నారు. జంపా ఆటను నాశనం చేశారు. షమీ ఓవర్‌కు 12 పరుగుల చొప్పున ఇచ్చాడు. అందుకే సన్‌రైజర్స్ జాగ్రత్త పడాలి.

రోడ్ల మీద బౌలింగ్ చేయించడం మానుకోండి

సొంత మైదానంలో రోడ్ల మీద బౌలింగ్ చేయించే పనులు మానుకోవాలి. ఇది ఇలాగే కొనసాగితే వేరే వేదికలపై మీ బౌలర్లు రాణించలేరు. అప్పటికే వాళ్లు ఆత్మవిశ్వాసం కోల్పోయి.. వేరే చోట బౌలింగ్ చేయాలంటే భయపడిపోయే స్థితికి వస్తారు" అని వాన్ చురకలు అంటించాడు.

ఇక లక్నోతో మ్యాచ్‌లో ఇషాన్ కిషన్‌తో బ్యాటింగ్ చేయడాన్ని ప్రస్తావిస్తూ.. "నాకు తెలిసి కమిన్స్‌కు కొత్త బౌలర్ దొరికి ఉంటాడు. వాళ్లు సొంత గ్రౌండ్‌లో ఐదో మ్యాచ్ ఆడే సరికి ఇషాన్ కిషన్ మరిన్ని ఓవర్లు బౌలింగ్ చేయాల్సి వస్తదేమో!.. ఎందుకంటే మిగతా బౌలర్లు ..'ఈ రోడ్ల మీద మేము బౌలింగ్ చేయలేము అని చేతులెత్తేస్తారు" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. క్రిక్‌బజ్ షోలో ఈ మేరకు వాన్ వ్యాఖ్యలు చేశాడు.

## అతడికి ఈసారి టాప్ గ్రేడ్..

## తొలిసారి వీళ్లకు వార్షిక కాంట్రాక్టులు!

స్పోర్ట్స్‌న్యూస్,28మార్చి(క్రాంతిన్యూస్): భారత క్రికెట్ నియంత్రణ మండలి ఇటీవల మహిళల సీనియర్ జట్టుకు సంబంధించిన వార్షిక కాంట్రాక్టులను విడుదల చేసింది. అయితే, పురుషుల సీనియర్ టీమ్ సెంట్రల్ కాంట్రాక్టుల విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నందున కాస్త జాప్యం జరుగుతోందని బోర్డు వర్గాలు వెల్లడించాయి. తాజా సమాచారం ప్రకారం మరికొన్ని రోజుల్లోనే బీసీసీఐ ఈ అంశంపై తుదినిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.



ఈ నేపథ్యంలో బోర్డు కార్యదర్శి దేవజిత్ సైకియా.. టీమిండియా ప్రధాన కోచ్ గౌతం గంభీర్‌తో శనివారం సమావేశం కానున్నట్లు సమాచారం. కాగా బీసీసీఐ టీమిండియా ఆటగాళ్లను ఏం, ఏ, బి, సి గ్రేడ్లుగా విభజించి వార్షిక వేతనాలు అందచేస్తోన్న విషయం తెలిసిందే.

రోహిత్, కోహ్లిల కొనసాగింపు!

కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా, పేస్ దళ నాయకుడు జస్‌ప్రీత్ బుమ్రా అత్యుత్తమ గ్రేడ్ అయిన ఏంలో కొనసాగుతున్న విషయం తెలిసిందే.

అయితే, టీ20 ప్రపంచకప్-2024లో భారత్ చాంపియన్‌గా నిలిచిన తర్వాత రోహిత్, కోహ్లి, జడ్డూ అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. ప్రస్తుతం ఈ ముగ్గురు కేవలం వన్డే, టెస్టుల్లో మాత్రమే కొనసాగుతున్నారు.

కాబట్టి వీరిని ఏం గ్రేడ్ నుంచి తప్పించాలని బోర్డు నిర్ణయించినట్లు గతంలో వార్తలు పుట్టుకొచ్చాయి. అయితే, టైమ్స్ ఆఫ్ ఇండియా అందించిన తాజా సమాచారం ప్రకారం.. ఈ ముగ్గురితో పాటు బుమ్రాను ఏం గ్రేడ్‌లోనే కొనసాగించనున్నారు.

అంతేకాదు..టీ20 జట్టు వైస్ కెప్టెన్‌గా ఉన్న స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు ఈసారి ప్రమోషన్ దక్కనుంది. బి గ్రేడ్ నుంచి అతడిని ఏ గ్రేడ్‌కు ప్రమోట్ చేసే సూచనలు కనిపిస్తున్నాయి. అంతేకాదు.. క్రమశిక్షణారాహిత్యం వల్ల సెంట్రల్ కాంట్రాక్టు కోల్పోయిన మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ తిరిగి ఈ జాబితాలో చేరనున్నాడు.

అంతేకాదు.. టాప్ గ్రేడ్‌లో అతడిని చేర్చేందుకు బీసీసీఐ నాయకత్వ బృందం సుముఖంగా ఉన్నట్లు సమాచారం. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత టాప్ రన్ స్కోరర్‌గా నిలిచి.. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించినందుకు అతడికి ఈ మేర రిటర్న్‌గిఫ్ట్ లభించనున్నట్లు తెలుస్తోంది. అయితే, శ్రేయస్ మాదిరి అనూహ్యంగా సెంట్రల్ కాంట్రాక్టు కోల్పోయిన ఇషాన్ కిషన్ విషయంలో మాత్రం బీసీసీఐ ఇంకా గుర్రుగానే ఉన్నట్లు తెలుస్తోంది.

టాప్ క్లాస్‌లో అతడి పేరు

ఈ విషయాల గురించి బీసీసీఐ సన్నిహిత వర్గాలు మాట్లాడుతూ.. "శ్రేయస్ తిరిగి వార్షిక కాంట్రాక్టు దక్కించుకోబోతున్నాడు. అది కూడా టాప్ క్లాస్‌లో అతడి పేరు చేరనుంది. ఇందుకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. కానీ ఇషాన్ కిషన్ విషయంలో మాత్రం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు" అని పేర్కొన్నాయి.

తొలిసారి వీళ్లకు చోటు

ఇక ఈసారి మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి, అభిషేక్ శర్మ కొత్తగా బీసీసీఐ వార్షిక కాంట్రాక్టులు దక్కించుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

కాగా బీసీసీఐ కాంట్రాక్టు దక్కించుకోవాలంటే.. ఒక క్యాలెండర్ ఇయర్‌లో టీమిండియా తరఫున మూడు టెస్టులు లేదంటే.. ఎనిమిది వన్డేలు.. లేదా పది అంతర్జాతీయ టీ20లు ఆడి ఉండాలి. తద్వారా మరుసటి ఏడాది సదరు ఆటగాళ్లకు బోర్డు వార్షిక కాంట్రాక్టు ఇస్తుంది.

ఇక బీసీసీఐ ఏం గ్రేడ్‌లో ఉన్న ఆటగాళ్లకు ఏడాదికి రూ. 7 కోట్లు, ఏ గ్రేడ్‌లో ఉన్నవారికి రూ. 5 కోట్లు, బి గ్రేడ్‌లో ఉన్నవారికి రూ. 3 కోట్లు, సి గ్రేడ్‌లో ఉన్నవారికి రూ. కోటి వార్షిక జీతంగా ఇస్తుంది.

గతేడాది కాలానికి (2023-24) గానూ బీసీసీఐ ప్రకటించిన కాంట్రాక్టుల జాబితా

గ్రేడ్- ఏం: రోహిత్ శర్మ,విరాట్ కోహ్లి, జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా

గ్రేడ్- ఏ: రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్, కేఎల్ రాహుల్, శుబ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్యా

గ్రేడ్- బి: సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, యశస్వి జైస్వాల్

గ్రేడ్- సి: రింకూ సింగ్, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, శార్దూల్ ఠాకూర్, శివం దూబే, రవి బిష్ణోయి, జితేశ్ శర్మ, వాషింగ్టన్ సుందర్, ముకేశ్ కుమార్, సంజూ శాంసన్, అర్ష్‌దీప్ సింగ్, కేఎస్ భరత్, ప్రసిద్ కృష్ణ, ఆవేశ్ ఖాన్,రజత్ పాటిదార్.

## రీతికకు రజతం

స్పోర్ట్స్ న్యూస్,28 మార్చి(క్రాంతిన్యూస్): ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో రీతిక హుడా రజతం గెలుచుకుంది. గురువారం మహిళల 76 కిలోల విభాగం ఫైనల్లో ఆమె 6-7తో మెడెట్ కిజీ (కజకిస్థాన్) చేతిలో పోరాడి ఓడింది. ఈ పోరులో ఆరంభం నుంచి భారత రెజ్లర్ దూకుడుగా ఆడింది. డబుల్ లెగ్ ఎటాక్‌తో 6-2తో నిలిచి తేలిగ్గా గెలిచేలా కనిపించింది. కానీ ఆఖరి పది సెకన్లలో తడబడి స్వర్ణాన్ని కోల్పోయింది. అంతకుముందు సెమీస్‌లో రీతిక 6-0తో సెయోన్ జెంగ్ (కొరియా)ను చిత్తు చేసింది. మాన్సి (68 కేజీ), ముస్కాన్ (59 కేజీ) కాంస్య పతకాలు సాధించారు. కాంస్య పోరులో మాన్సి 12-2తో ఐరినా (కజకిస్థాన్)ను ఓడించింది. మరోవైపు ముస్కాన్ 4-0తో ఆల్టిన్ (మంగోలియా)ను చిత్తు చేసింది. 55 కేజీల్లో నిషకి నిరాశ ఎదురైంది. కాంస్యం కోసం జరిగిన పోరులో ఒట్‌గాన్‌టుయా (మంగోలియా) చేతిలో ఆమె ఓడింది. అంకుష్ (50 కిలోలు) రెపిచేజ్ రౌండ్‌కు వెళ్లినా.. గాయంతో వైదొలిగింది.





# తమిళ అగ్రతారలతో మమిత?

కుర్రకారుని 'ప్రేమ'లుగా మనసు దోచుకున్న మలయాళీ భామ మమితా బైజు. ప్రస్తుతం వరుస అవకాశాల్ని దక్కించుకుంటున్న ఈ నాయిక ఖాతాలో కొత్త ప్రాజెక్ట్‌లు చేరినట్టున్నాయి. కథానాయకుడు ధనుష్‌తో 'పోర్ థోజిల్' ఫేమ్ విఘ్నేశ్ రాజా ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు వార్తలు వస్తోన్న సంగతి తెలిసందే. తాజాగా ఇందులో కథానాయికగా మమితను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే దీనిపై ఆమెతో చర్చలు పూర్తయినట్లు సమాచారం. మరోవైపు సూర్యతో కూడా మమిత ఓ సినిమా కోసం జోడీ కట్టినట్లు తెలుస్తోంది. మరి అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఈ ఇద్దరు తమిళ అగ్రతారలతో మమిత సందడి ఎలా ఉండనుందో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.



## డిజైనర్ డ్రెస్సులు ఫ్రీ.. కానీ నాకిష్టం ఉండదు..

సెలబ్రిటీల సంపాదనకు తగ్గట్లే ఖర్చు కూడా భారీగానే ఉంటుంది. ఏదైనా ఈవెంట్‌కు, అవార్డుల ఫంక్షన్‌కు వెళ్లాలంటే మేకప్, హెయిర్ స్టైలింగ్ చేసేవారు తప్పనిసరి. వీళ్లు సందర్భాన్ని బట్టి వేలు, లక్షల్లో తీసుకుంటారని చెప్తోంది హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో రకుల్ మాట్లాడుతూ.. మేకప్ వేసేందుకు, డ్రెస్‌కు తగ్గట్లుగా హెయిర్ స్టైల్ చేసేందుకు ఒక టీమ్ పనిచేస్తూ ఉంటుంది.

**ఆరేళ్లుగా ఒకే టీమ్‌తో పని చేస్తున్నా..**

రెడ్‌కార్పెట్‌పై మేము అందంగా కనిపించేందుకు వీళ్లు సాయపడతారు. కేవలం ఒక్క లుక్ కోసం రూ.20 వేల నుంచి రూ.1 లక్ష వరకు తీసుకుంటారు. స్టైలిస్ట్‌కు, మేకప్ టీమ్‌కు, ఫోటోగ్రాఫర్‌కు.. ఇలా అందరికీ డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. నేను ఆరేళ్లపాటు ఒకే మేకప్- హెయిర్ టీమ్‌తో కలిసి పని చేస్తున్నాను. వారు నాకు కుటుంబసభ్యుల్లానే అనిపిస్తారు.

**పైసా ఖర్చుండదనేది నిజం కాదు!**

ఈవెంట్స్ కోసం డిజైనర్స్ మాకు ఉచితంగానే దుస్తులు పంపిస్తారు. దీనివల్ల మాకు పైసా ఖర్చు ఉండదని అందరూ అనుకుంటారు. కానీ అది నిజం కాదు. వాళ్లు ఫ్రీగానే ఇచ్చినా దాన్ని తెచ్చినవారికి.. ఆ డ్రెస్‌కు తగ్గట్లుగా మమ్మల్ని అందంగా రెడీ చేసిన స్టైలిస్ట్‌కు డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. కొరియర్ చార్జీలు కూడా అందులోనే జత చేస్తారు. అందుకే అంతర్జాతీయ డిజైనర్ రూపొందించిన డ్రెస్ ధరించాలంటే భారీగా ఖర్చు చేయాల్సి ఉంటుంది.

**నాకైతే నచ్చదు**

ఆ డ్రెస్‌కు తగ్గట్లుగా ఎలా రెడీ అవ్వాలన్నది స్టైలిస్ట్ చూసుకుంటాడు. డిజైనర్లు మాకు డ్రెస్‌లు ఇవ్వాలని తహతహలాడుతుంటారు. ఎందుకంటే మేము వాటిని ధరించినప్పుడు ఎక్కువ అటెన్షన్ వస్తుంది. డిజైనర్ క్రియేటివిటీ ఎక్కువమందికి తెలుస్తుంది. వారి అమ్మకాలు కూడా పెరుగుతాయి. అయితే చాలామటుకు నేను ఉచితంగా దుస్తులు తీసుకోవడానికి ఇష్టపడను అని రకుల్ చెప్పుకొచ్చింది.

# 'మ్యాడ్ స్క్వేర్'.. మాకెంతో సంతోషంగా ఉంది: నాగవంశీ

మ్యాడ్ స్క్వేర్' )కు ప్రేక్షకుల నుంచి వస్తోన్న స్పందన పట్ల చిత్రబృందం ఆనందం వ్యక్తం చేసింది. తమ చిత్రాన్ని ఆదరిస్తోన్న ప్రేక్షకులకు ధన్యవాదాలు చెబుతూ తాజాగా ప్రెస్‌మీట్ నిర్వహించింది. అన్ని ప్రాంతాల్లో తమ చిత్రానికి మంచి ఓపెనింగ్స్ వస్తున్నాయని నిర్మాత నాగవంశీ చెప్పారు. సినిమా విషయంలో తాము ముందు నుంచి ఎంతో నమ్మకంగా ఉన్నామన్నారు. థియేటర్లలో ప్రేక్షకులు పడి పడి నవ్వుకుంటున్నారన్నారు. కంటెంట్ బాగుంటే సినిమా తప్పకుండా హిట్ అవుతుందని తెలుగు ప్రేక్షకులు మరోసారి నిరూపించారని వెల్లడించారు. 'మ్యాడ్' చిత్రానికి వచ్చిన క్లోజింగ్ కలెక్షన్స్..




ఈచిత్రానికి తొలి రోజే వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 'మ్యాడ్ 3' కూడా ఉంటుందని చెప్పారు.

దర్శకుడు కల్యాణ్ శంకర్ మాట్లాడుతూ.. "థియేటర్ విజిట్‌కు వెళ్లా. ప్రేక్షకుల రియాక్షన్ చూసి ఎంతో సంతోషంగా అనిపించింది. దీని కోసమే కదా మనం సినిమా చేసిందనిపించింది. మా చిత్రానికి బలం సునీల్. అందరూ ఆయన గురించే రాస్తున్నారు. ఆయన సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలిచాయంటున్నారు" అని అన్నారు. నటీనటులు సైతం ఈ ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పారు.

# విజయాలు సాధించడమే సక్సెస్ కాదు..: సమంత

గత కొన్ని రోజులుగా సిడ్నీలో పర్యటిస్తున్నారు నటి సమంత . ఇటీవల అక్కడ జరిగిన ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ సిడ్నీలో ఆమె పాల్గొన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదురైనప్పటికీ కెరీర్‌లో రాణించడంపై మాట్లాడారు. సక్సెస్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సక్సెస్ అంటే విజయాలు సాధించడం మాత్రమే కాదని.. సామాజిక పట్టింపులు, కట్టుబాట్ల నుంచి విముక్తి పొందడమంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛగా జీవించడం, మూస ధోరణి భావనలను సవాలు చేయడం గురించి ఆమె హైలైట్ చేస్తూ మాట్లాడారు.

"నా దృష్టిలో సక్సెస్ అంటే స్వేచ్ఛ, స్వతంత్రం. నేను విజయవంతమయ్యానని ఇతరులు చెప్పేవరకు వేచి ఉండను. సక్సెస్ అంటే.. మనకు నచ్చినవిధంగా జీవించడం అలాగే, మన అభిరుచికి తగ్గట్టుగా పనులు చేయడం. అంతేకానీ, మహిళలను ఒకచోట బంధించి ఇది చేయాలి?



ఇది చేయకూడదు అని చెప్పడం కాదు. నిజ జీవితంలో ఎన్నోరకాల పాత్రలను పోషిస్తూ అన్నింటిలో సమర్థంగా రాణించగలగడమే సక్సెస్" అని సమంత తెలిపారు. కెరీర్ పరంగా తాను నిర్మాతగా మారడంపైనా ఆమె మాట్లాడారు. నూతన టాలెంట్, అద్భుతమైన కథలను ప్రేక్షకులను అందించేందుకే తాను నిర్మాణరంగంలోకి అడుగుపెట్టానని అన్నారు.సిడ్నీ పర్యటనలో భాగంగా ఆమె ఇటీవల అక్కడి యువతతో మాట్లాడారు. తాను కన్న కలల్లో ఒకటి నెరవేరలేదన్నారు. చదువుకునే రోజుల్లో ఆస్ట్రేలియా వెళ్లాలని.. సిడ్నీ యూనివర్సిటీలో చదువుకోవాలని తాను అనుకున్నానని కాకపోతే అది నెరవేరలేదని ఆమె చెప్పారు. అనుకోకుండా తాను సినిమాల్లోకి అడుగుపెట్టానని తెలిపారు. నటిగా ఇంతమంది అభిమానం పొందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతిఒక్కరూ తమ కలల సాకారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. సినిమాల విషయానికి వస్తే.. సమంత ఇటీవల 'సిటడెల్.. హనీ బన్నీ'తో అలరించారు. ప్రస్తుతం ఆమె 'రక్త్ బ్రహ్మాండ్' అనే యాక్షన్ సిరీస్ కోసం వర్క్ చేస్తున్నారు. ఇటీవల ఆమె 'మా ఇంటి బంగారం' అనే సినిమా చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు, ఆమె నిర్మాతగా వ్యవహరిస్తోన్న 'శుభం' అనే చిత్రం త్వరలో విడుదల కానుంది.

## అట్లీతో.. పునర్జన్మ కాన్సెప్ట్‌తో?

కథానాయకుడు అల్లు అర్జున్ . దర్శకుడు అట్లీ కలయికలో ఓ సినిమా రానున్న సంగతి తెలిసిందే. సన్‌పిక్చర్స్ సంస్థ నిర్మించనున్న ఈ చిత్రం బన్నీ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న అధికారికంగా ప్రకటించే అవకాశముంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడీ సినిమాకి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ఇది పునర్జన్మ కాన్సెప్ట్‌తో ముడిపడి ఉన్న భారీ పీరియాడిక్ డ్రామా కథతో ముస్తాబు కానుందని సమాచారం . దీనికి తగ్గట్లుగానే అల్లు అర్జున్ ఇందులో రెండు భిన్న గెటప్పుల్లో కనువిందు చేయనున్నట్లు తెలిసింది. దీంట్లో విజువల్ ఎఫెక్ట్స్‌కు ప్రాధాన్యముందని.. జులై లేదా ఆగస్టులో చిత్రీకరణ ప్రారంభమయ్యే అవకాశముందని తెలుస్తోంది.



Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com